


# విభారె తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY

PUBLISHED FROM KURNOOL ఎడిటర్: ఆవుల విజయ భాస్కర రెడ్డి మంగళవారం 01 మార్చి 2022 సంపుటి:03 సంచిక:174 పేజీలు:4 వెల: రూ 3-00







## చిరు వ్యాపారులకు అండగా నిలవడమే జగనన్న తోడు లక్ష్యం: సీఎం జగన్






తాడేపల్లి: రోడ్ల పక్కన, తోపుడు బండ్లపై పండ్లు, కూరగాయలు అమ్ముకునే చిన్న చిన్న వ్యాపారులు మరో 5,10,462 మందికి ప్రభుత్వం రూ.510.46 కోట్ల వడ్డీ లేని రుణాల పంపిణీకి శ్రీకారం చుట్టింది. తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుంచి మూడో విడత రుణాల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ.. చిరు వ్యాపారులకు అండగా నిలవడమే జగనన్న తోడు లక్ష్యమని తెలిపారు. చిరు వ్యాపారులు తమకు తాము ఉపాధి కల్పించుకోవడం గొప్ప విషయమని అన్నారు. లక్షల మంది చిరు వ్యాపారులు స్వయం ఉపాధి పొందుతున్నారని పేర్కొన్నారు. వారి కాళ్లమీద వారు నిలబడడానికి ఎంతగానో ఈ పథకం ఉపయోగపడుతుందని అన్నారు. పాదయాత్రలో చిరు వ్యాపారుల కష్టాలు చూశానని సీఎం వైఎస్ జగన్ తెలిపారు. చిరు వ్యాపారులకు ఏదైనా చేయాలనే ఉద్దేశంతోనే జగనన్న తోడు పథకం తీసుకొచ్చామని అన్నారు. రుణాలు క్రమం తప్పకుండా చెల్లిస్తుంటే మీకు మళ్లీ రుణం ఇస్తామని చెప్పారు. ఇప్పటి వరకూ 14 లక్షల మందికి మంచి చేయగలిగామని అన్నారు. మూడో విడత కింద 5,10,462 మంది చిరు వ్యాపారులకు లబ్ధి చేకూరనుందని తెలిపారు. పూర్తి వడ్డీ భారాన్ని ప్రభుత్వమే భరిస్తూ ఒక్కొక్కరికి రూ.10వేల రుణం అందజేస్తోందని తెలిపారు. వడ్డీ రీఎంబర్స్‌మెంట్ రూ.16.16 కోట్లు కలిపి మొత్తం రూ.526.62 కోట్లు లబ్ధి చేకూరుతుందని అన్నారు. అర్హులై ఉండి రుణం రాకపోతే.. గ్రామ సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. లబ్ధిదారులకు సందేహాలుంటే 08912890525కు కాల్ చేసి నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు. గ్రామ సచివాలయంలో అన్ని రకాల సహాయం దొరుకుతుందని అన్నారు. ఎటువంటి అవినీతికి తావులేకుండా లబ్ధిదారులకు అందిస్తున్నామని పేర్కొన్నారు. ఎవరికైనా డబ్బులు రాకుంటే మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. కోవిడ్ కారణం చిరు వ్యాపారులు బాగా దెబ్బతిన్నారని సర్వేల్లో చూశానని సీఎం వైఎస్ జగన్ తెలిపారు. నిరుపేదల కుటుంబాలను కాపాడేందుకు సంక్షేమ పథకాలను అమలు చేశామని అన్నారు. అవినీతికి తావులేకుండా పేదలకు రూ. 1.29 లక్షల కోట్లు అందించామని తెలిపారు. మిగతా రాష్ట్రాల్లో కంటే పేదలను మన రాష్ట్ర ప్రభుత్వం అక్కున చేర్చుకుందని అన్నారు. ఈ పథకం కింద ఇప్పటికే తొలి విడత 5,35,112 మందికి, రెండో విడత 3,70,517 మందికి.. రెండు విడతల్లో మొత్తం 9,05,629 మందికి రుణాలను అందజేసింది. చిరు వ్యాపారులను ఆదుకునేందుకు 2020 నవంబర్ 25న ఏపీ ప్రభుత్వం ప్రత్యేకంగా 'జగనన్న తోడు' పథకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే.

## ఆక్రమణదారులకు వెన్నులో వణుకు మొదలైంది : ఉక్రెయిన్



కీవ్ : ఉక్రెయిన్‌పై రష్యా దాడుల తీవ్రత తగ్గిందని ఉక్రెయిన్ సాయుధ బలగాల జనరల్ స్టాఫ్ సోషల్ మీడియాలో పేర్కొన్నారు. రష్యా తమ సైనిక, పౌర స్థావరాలపై దాడులు కొనసాగిస్తున్నా మాస్కో సైనిక చర్య లక్ష్యాలను నెరవేర్చేందుకు రష్యా ఆక్రమణదారులు చేసిన ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయని ఆయన పేర్కొన్నారు. ఇప్పటివరకూ ఉక్రెయిన్ బ్రిగేడ్స్ శత్రువు సైనిక పరికరాలు, సైనికులను దెబ్బతీశాయని అన్నారు. రష్యా వైపు తీవ్ర నష్టం వాటిల్లిందనీ, శత్రు బలగాలు నైతికస్థైర్యాన్ని కోల్పోయాయని స్పష్టం చేశారు. ప్రచారార్భాటానికి, వాస్తవ పరిస్థితికి వ్యత్యాసం ఉంటుందని రష్యా గుర్తెరిగిందని అన్నారు. దండయాత్రతో దాడులకు తెగబడ్డ మాస్కో ఇప్పుడు ఉక్రెయిన్‌ను చూసి భయపడుతునయ్యారని ఆ ప్రకటన పేర్కొంది. మరోవైపు ఉక్రెయిన్‌పై రష్యా దాడులు కొనసాగుతున్నాయి. మాస్కో దళాలు బెర్డియాన్స్క్, ఎనర్‌గోడార్‌ను ఆక్రమించాయి. జాపోరోజీ అణువిద్యుత్ ప్లాంట్ రష్యా ఆధీనంలోకి వెళ్లిపోయింది. ఉక్రెయిన్ గగనతలంపై పట్టు సాధించామని రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో పేర్కొంది.

## నాపై తప్పుడు వార్తలను ప్రచురించారు: నారా లోకేష్



విశాఖ : విశాఖ కోర్టుకు హాజరైన టీడీపీ నేత నారా లోకేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తాను అనని మాటలను అన్నానని ప్రచురించారన్నారు. తనపై తప్పుడు వార్తలను ప్రచురించారన్నారు. సాక్షితో పాటు మరో రెండు పత్రికలకు నోటీసులిచ్చామన్నారు. తప్పు జరిగిందని తనకు లేఖలు కూడా రాశారన్నారు. సాక్షిపై 75 కోట్లు, డెక్కన్ క్రానికల్‌పై 25కోట్ల దావా వేశారు.

## నేడు విజయవాడకు ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

విజయవాడ: భారత ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ఈరోజు సాయంత్రం విజయవాడకు రానున్నారు. పర్యటనలో భాగంగా మార్చి 1న గుంటూరు, మంగళగిరిలో



పలు కార్యక్రమాల్లో ఉపరాష్ట్రపతి పాల్గొనున్నారు. మార్చి 2న ఆత్కూర్ స్వర్ణ భారత్ ట్రస్ట్, ఏలూరు సి.ఆర్.రెడ్డి కాలేజి పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. మార్చి 3న ఆత్కూర్ స్వర్ణ భారత్ ట్రస్ట్ శిక్షణార్థులతో ముఖాముఖి నిర్వహించనున్న ఉపరాష్ట్రపతి వెంకయ్య అదేరోజు సాయంత్రం గోవాకు పయనంకానున్నారు.

## ముంబైలో భారీ అగ్నిప్రమాదం..

### ఆందోళనలో అపార్ట్‌మెంట్ వాసులు



ముంబై : మహారాష్ట్ర రాజధాని ముంబైలో సోమవారం మధ్యాహ్నం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. కంజూర్‌మార్గ్‌లోని ఎన్‌జీ రాయల్ పార్కు ఏరియాలోని ఓ 10 అంతస్తుల భవనంలో మంటలు చెలరేగాయి. 9వ అంతస్తు నుంచి అగ్నికీలలు ఎగిసిపడుతున్నాయి. దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. మంటలను ఆర్పేందుకు 10 ఫైరింజన్లు తీవ్రంగా శ్రమిస్తున్నాయి. మిగతా అంతస్తుల్లో నివాసముంటున్న వారు భయంతో అపార్ట్‌మెంట్‌ను వదిలి బయటకు వస్తున్నారు. అగ్నిప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## రంగంలోకి దిగిన మోదీ..

### ఉక్రెయిన్‌కి కేంద్ర మంత్రులు..



న్యూఢిల్లీ: స్వదేశానికి భారతీయులను రప్పించే ఏర్పాట్లపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ సోమవారం అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. కేంద్రమంత్రులను సరిహద్దులకు పంపాలని నిర్ణయించారు. రష్యా–ఉక్రెయిన్‌ల మధ్య యుద్ధం జరుగుతున్న నేపథ్యంలో మోదీ ఈ కీలక సమావేశం ఏర్పాటు చేశారు. ఉక్రెయిన్ నుంచి విద్యార్థులు, పౌరుల తరలింపులో ఎదురవుతున్న ఇబ్బందులపై ఈ భేటీలో ప్రధానంగా చర్చించినట్లు సమాచారం. విద్యార్థులను తరలిస్తున్న సరిహద్దులకు కేంద్ర మంత్రులు కూడా వెళితే బాగుంటుందని, అక్కడుండే పరిస్థితులను సమీక్షించడం మంచిదని అభిప్రాయాన్ని ప్రధాని మోదీ వ్యక్తం చేసినట్లు తెలియవచ్చింది. ఆపరేషన్ గంగా పేరుతో ఢిల్లీ, ముంబై నుంచి వెళుతున్న ప్రత్యేక విమానాల్లో కేంద్ర మంత్రులు వెళ్లాలని మోదీ ఆదేశించినట్లు సమాచారం. విద్యార్థుల తరలింపు ప్రక్రియను స్వయంగా పర్యవేక్షించి ఎప్పటికప్పుడు నివేదికను పీఎంవోకి అందజేయాలని ఆదేశించినట్లు తెలియవచ్చింది. ఉక్రెయిన్ సరిహద్దు దేశాలకు కేంద్ర మంత్రులు హార్దీప్‌సింగ్ పూరి, జ్యోతిరాదిత్య సింధియా, కిరణ్ రిజిజు, వీకే సింగ్‌లు వెళ్లనున్నారు.

## మదనపల్లెలో లక్ష గొంతులతో జనగణమనను వినిపిస్తాం: శైలజానాథ్

చిత్తూరు: వైసీపీ ప్రభుత్వం దేశ ద్రోహానికి ఒడిగట్టిందని పీసీసీ అధ్యక్షుడు శైలజానాథ్ వ్యాఖ్యానించారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ సాక్షాత్తు జాతీయ గీతాన్ని ఆలపించిన మదనపల్లె పట్టణంలో జాతీయ గీతాన్ని స్మరించుకునే అవకాశాన్ని కూడా కల్పించకుండా పోలీసు బలగాలతో వైసీపీ ప్రభుత్వం అణచి వేసిందన్నారు. వైసీపీ ప్రభుత్వం జాతీయ గీతాన్ని అవమానించేలా



ప్రవర్తిస్తోందని మండిపడ్డారు. ఠాగూర్ జాతీయ గీతాన్ని అనువదించిన మదనపల్లిలో జాతీయగీతం పాడేందుకు కూడా పోలీసులు అడ్డుకోవడం అమానుష చర్య అని అన్నారు. వైసీపీ ప్రభుత్వానికి దేశభక్తి అన్నా, స్వాతంత్రం విలువలు అన్న గౌరవం లేకుండా పోయిందని ఆయన విమర్శించారు. జనగణమన గీతాన్నిమదనపల్లిలో ఫిబ్రవరి 28న బెంగాలీ నుంచి ఆంగ్లంలోకి అనువదించిన రవీంద్రనాథ్ ఠాగూర్‌కు నివాళులర్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. త్వరలో మదనపల్లెలో జనగణమనను లక్ష గొంతులతో వినిపిస్తామని స్పష్టం చేశారు. జాతీయ గీతానికి వైసీపీ ప్రభుత్వం అవమానించే రీతిలో ప్రవర్తించిందని, దీన్నీ కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామన్నారు. ఈ ప్రభుత్వానికి పోలీసులు వంత పాడటం జాతీయ గీతాన్ని అవమానించినట్లే కనబడుతోందని తెలిపారు. మదనపల్లి బంద్‌ను అడ్డుకోవడానికి పోలీసులు ఉక్రెయిన్‌లో జరుగుతున్న యుద్ధాన్ని తలపించారని శైలజానాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## వివేకా హత్యలో సిఎం జగన్ పూర్తిగా కూరుకుపోయారు: చంద్రబాబు

అమరావతి: వైఎస్ వివేకా హత్యలో సిఎం జగన్ పూర్తిగా కూరుకుపోయారని టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. సోమవారం ఆయన పార్టీ స్ట్రాటజీ కమిటీ సమావేశంలో మాట్లాడుతూ



ఏ వాంగ్మూలం చూసినా జగన్ దోషి అని తెలుస్తోందన్నారు. వివేకా హత్యను తనపై నెట్టి జగన్ రాజకీయ లబ్ధి పొందారని, బాబాయ్ హత్య ఘటనతో జగన్ నైతికంగా పూర్తిగా పతనం అయ్యారన్నారు. హత్య కేసులో సిబిఐ దర్యాప్తు చేస్తే... ఏమవుతుంది?... 12వ కేసు అవుతుందని జగన్ వ్యాఖ్యానించడమంటే అతనికి చట్టం అంటే లెక్కలేనితనాన్ని స్పష్టం చేస్తోందన్నారు. వివేకా హత్యను రాజకీయంగా వాడుకున్న సీఎం జగన్ ఇప్పుడు బయటకు వచ్చి సమాధానం చెప్పాలని చంద్రబాబు డిమాండ్ చేశారు. బాబాయ్ హత్యలో సూత్రధారి ఎవరనేది ఇప్పుడు తేలిపోయిందన్నారు. ప్రజలు దీన్ని అర్థం చేసుకోవాలన్నారు. ఆనాడు గ్యాగ్ అర్డర్ తేవడం నుంచి.... ఇప్పుడు సిబిఐ విచారణను తప్పు పట్టడం వరకు హత్య కేసులో జగన్ ప్రమేయాన్ని స్పష్టం చేస్తున్నాయన్నారు. ప్రతి సమస్యకు, ప్రతి ప్రశ్నకు డైవర్ట్ పాలిటిక్స్ అమలు చేస్తున్న జగన్.... ఈ విషయంలో ప్రజలను ఏమార్చలేరన్నారు. హత్యను పాత్రధారులకే పరిమితం చేసి సూత్రధారుల్ని బోనులో నిలబెట్టకపోతే రాష్ట్రంలో ఏ పౌరుని ప్రాణాలకైనా రక్షణ ఉంటుందా? అని ప్రశ్నించారు. వైఎస్ కోటలోనే వైఎస్ తమ్ముణ్ని హత్యచేయడం అంత:పుర పెద్ద ప్రోత్సాహం లేకుండా సాధ్యమా? అన్నారు. ఉక్రెయిన్‌లో చిక్కుకున్న విద్యార్థుల బాధలు కలిచివేస్తున్నాయని చంద్రబాబు అన్నారు. రష్యా - ఉక్రెయిన్ యుద్ధం పేరుతో అప్పుడే వంటింటి నూనె ధరలు పెంచేశారని, రానున్న రోజుల్లో ఇవి మరింత భారం కాకుండా ప్రభుత్వం దృష్టిపెట్టాలని సూచించారు. పోలవరం ప్రాజెక్టు విషయంలో జరుగుతున్న పరిణామాలపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలల విలీనం, జిల్లాల విభజన విషయంలో శాస్త్రీయత అనేది లేదని చంద్రబాబు విమర్శించారు.

## మార్చి 7 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు

అమరావతి: మార్చి 7నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు జరగనున్నాయి. 7న ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ ప్రసంగించనున్నారు. 8న గౌతమ్‌రెడ్డి మృతిపై సభ సంతాపం తెలపనుంది. మార్చి 11న బడ్జెట్‌ను ప్రవేశపెట్టే అవకాశం ఉంది.



# సంపాదకీయం

మంగళవారం 01 మార్చి 2022

## హై బీపి తెస్తున్న యూపీ

ఉత్తర ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు మెల్లి మెల్లిగా ఆఖరి ఘట్టానికి చేరుకుంటున్నాయి. ఆదివారం 60 అసెంబ్లీ స్థానాల్లో ఐదవ విడత పోలింగ్. మరో మూడు విడతల పోలింగ్ మిగిలుంది. మార్చి 7న జరిగే చివరి ఎనిమిదవ విడత పోలింగ్'తో పోలింగ్ ఘట్టం ముగుస్తుంది. మార్చి 10 తేదీన ఓట్ల లెక్కింపు.. ఫలితాలు. అయితే ఈసారి ఎన్నికల ఫలితాలు ఎలా ఉంటాయి అనే విషయంలో ఎవరూ ముందస్తు జ్యోస్యం చెప్పే సాహసం చేయడం లేదు. అయితే, ఇంతవరకు జరిగిన నాలుగు విడతల పోలింగ్ సరళిని బట్టి చూస్తే, 2017 నాటి బీజేపీ ప్రభంజనం పునరావృతం కాదనే విషయంలో మాత్రం ఇంచుమించుగా ఏకాభిప్రాయమే వ్యక్త మవుతోంది. అంతే కాదు, చివరాఖరుకు, ఇటు బీజేపీ ఆశలు, అటు ఎస్పీ ఆశలు, విశ్లేషకుల అంచానాలు తల్ల కిందులై. బీఎస్పీ అధినేత్రి మాయావతి ముచ్చట పడుతున్న, 'హంగ్' అసెంబ్లీ అనివార్య మవుతుందా అన్న సందేహాలు కూడా యుూపీ రాజకీయ వర్గాల్లో వ్యక్తమవుతున్నాయి. ఇటీవల కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా, బీఎస్పీ అధినాయకురాలు మాయావతి ఒకరిపై ఒకరు చల్లుకున్న ప్రశంసల జల్లులు, అందుకోసమేనా అనే చర్చ మొదలైంది. కీడెంచి మేలెంచే ఉద్దేశంతోనో లేక నిజంగానే, హంగ్ అని వార్యం అనే సమాచారంతోనో అమిత్ షా, ఒక టీవీ ఇంటర్వ్యూలో మాయావతిని పొగడ్తలతో ముంచెత్తారు. మాయావతి క్షేత్ర స్థాయిలో ఎస్సీ, ఎస్టీలలో పట్టుందని, జాతవ్ , ముస్లిం ఓట్లు మాయావతికి పెద్ద సంఖ్యలో వెళ్తాయని కూడా షా చెప్పారు. ఆ వెంటనే మాయావతి వాస్తవాన్ని గుర్తించిన అమిత్ షా'కు కృతజ్ఞతలు తెలిపారు. ఇలా అమిత్ షా, మాయావతి ప్రరస్పరం ఒకరినొకరు మెచ్చుకోవడంతో, అసెంబ్లీ ఎన్నికల్లో హంగ్' అసెంబ్లీ అనివార్యం అయితే, ఎందుకైనా మంచిదని అమిత్ షా ముందుగానే 'కర్చీఫ్' వేశారనే ప్రచారం మొదలైంది. మరోవంక బీజేపీకి బీఎస్పీ 'బీ' టీమ్‌గానూ మీడియాలో ప్రచారం జరిగింది. ఈ నేపధ్యంలో, బీజేపీతో పొత్తుపై వస్తున్న వార్తలను మాయావతి కొట్టిపారేశారు. ఈ ప్రచారంలో వాస్తవం లేదన్నారు. జాతీయ స్థాయిలో బీజేపీ వ్యతిరేక కూటమి ఏర్పాటుకు సంబంధించి, ఇతర ప్రాంతీయ పార్టీల నుంచి, కేసీఆర్ ఆశించిన స్థాయిలో స్పందన రావడం లేదని, బీజేపీ వ్యతిరేక కూటమికి ఓకేఅన్నా, కాంగ్రెస్ లేని ఫ్రంట్ అంటేనే కాదంటున్నారు. అందుకే. ముఖ్యమంత్రి ఢిల్లీ పర్యటనకు సంబదించి వెనకా ముందు అడుతున్నారని పార్టీ వర్గాల్లో వినవస్తోంది. ఇప్పటి వరకు ముఖ్యమంత్రి థర్డ్ ఫ్రంట్ ఏర్పాటు విషయంగా చేసిన యాత్రలు, జరిపిన చర్చలు ఏవీ సక్సెస్ కాలేదు. ముందుగు పడలేదు. అంతే కాకుండా, ఇటీవల ముంబై పర్యటన సందర్భంగా, శివసేన నాయకుడు సంజయ్ రౌత్, నోటితో పొగడి నొసటితో వెక్కిరించినట్లుగా, కేసీఆర్ గొప్పోడు అంటూనే, కాంగ్రెస్ చేయి వదిలేది లేదని స్పష్టం చేశారు. మరో వంక ఎన్సీపీ అధినేత శరద్ పవార్ అయితే వస్తే ఆయన వచ్చి కాంగ్రెస్ కూటమిలో చేరాలే కానీ, ఎన్సీపీ, కాంగ్రెస్ లేని కూటమిలో చేరదని తెగేసి చెప్పారు. మరోవంక కేసీఆర్ ఎత్తుగడలను పసిగట్టిన ఉత్తరాది ప్రాంతీయ పార్టీలు కూడా, కేసీఆర్'తో చేతులు కలిపేందుకు సిద్దంగా లేవని తెలుస్తోంది. ఇక ఆపైన అసెంబ్లీ సమావేశాలు జరుగుతుండగానే పార్లమెంట్ సమావేశాలు మొదలవుతాయి. అలాగే. మార్చి 10 ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వచ్చేస్తాయి.. ఫలితాలను బట్టి పొలిటికల్ నెరటీవ్' ఎలా మారుతుందో .. ఏమవుతుందో ఎవరికీ తెలియదు. ఏతా వాతా తెలుస్తున్నదేమంటే, కేసీఆర్' ఢిల్లీ యాత్ర ఎలాఉన్నా, మూడో కూటమి ముడిపడేది కాదని మాత్రం స్పష్టమవుతోందని అంటున్నారు. అయితే మాయావతి మొదటి నుంచి కూడా, చాలా కూల్' గా, అసలు బీఎస్పీ ఎన్నికలలో పోటీ చేస్తుందా లేదా అన్న విధంగా పెద్దగా పరుగులు తీయలేదు. అంతే కాకుండా, కింగ్ ఎవరైనా కింగ్ మేకర్ తానేనని, పోటీ చేయకున్నా పవర్'లోకి వస్తామనే ధీమాను వ్యక్త పరిచారు. అంటే, ముందు నుంచి కూడా మాయావతి హంగ్ వస్తుందనే లెక్కల్లోనే ఉన్నారని అనుకోవచ్చును. నిజంగా అదే జరిగితే, మాయావతి బీజేపీ వైపే మొగ్గు చూపుతారని అంటున్నారు. అయితే, ఆమె ముఖ్యమంత్రి అవుతారా, లేక కేంద్రంలో కీలక పదవి కోరుకుంటారా? ఏమవుతుంది, అనేది ఫలితాలు వచ్చిన తర్వాతనే తేలుతుందని అంటున్నారు.

## ఏడాది ముందు అభ్యర్థులు...?

గుంటూరు, ఫిబ్రవరి 28, తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ఈసారి ముందుగానే అభ్యర్థులను ప్రకటించే ఉద్దేశ్యంలో ఉన్నట్లు కనిపిస్తుంది. 175 నియోజకవర్గాల్లో టీడీపీ బలంగా ఉన్న నియోజకవర్గాలపై చంద్రబాబు ఫోకస్ పెంచారు. అక్కడి నేతల పనితీరు, పార్టీ పరిస్థితిపై లోతుగా విశ్లేషిస్తున్నారు. మరోవైపు సర్వే నివేదికలను కూడా తెప్పించుకుంటున్నారు. నివేదికల ఆధారంగా ఎన్నికలకు ఏడాది ముందే అభ్యర్థులను ప్రకటించి వారిని జనంలోకి పంపాలన్నది చంద్రబాబు ఆలోచనగా ఉంది... చివరి నిమిషం వరకూ... చంద్రబాబు ఎప్పుడూ చివరి నిమిషం వరకూ అభ్యర్థులను ప్రకటించరు. గత కొన్ని ఎన్నికల నుంచి ఆయన సంప్రదాయంగా పాటిస్తున్న పద్ధతి ఇదే. ఎన్నికలకు నెల రోజుల ముందు నుంచే ఆయన అభ్యర్థులను ప్రకటిస్తూ వస్తున్నారు. కానీ గత తిరుపతి పార్లమెంటు ఉప ఎన్నిక సందర్భంగా పనబాక లక్ష్మిని ముందుగానే ప్రకటించారు. అయితే ఈ ఎన్నికల్లో టీడీపీ ఓటమి పాలయినా ఫలితం కొంత అనుకూలంగానే కన్పించింది. వైసీపీ మెజారిటీని చాలా వరకూ నిలువరించగలిగారు. గుండెల్లో హీరో కొన్ని కీలక నియోజకవర్గాల్లో..... ఇదే సూత్రాన్ని సాధారణ ఎన్నికల్లోనూ చంద్రబాబు పాటించాలని డిసైడ్ అయినట్లే కనిపిస్తుంది. అందుకే నియోజకవర్గాల వారీగా సమీక్షలు చేస్తూ అభ్యర్థుల ఎంపికపై ఒక నిర్ణయానికి వస్తున్నారు. జాబితాను రూపొందించే పనిలో ఉన్నారు. అభ్యర్థుల ఆర్థిక పరిస్థితి, సామాజిక కోణంలో కూడా ఈసారి ఎంపిక ఉంటుందని పార్టీ సీనియర్ నేతలు చెబుతున్నారు. ఇప్పటికే కొన్ని కీలక నియోజకవర్గాలపై చంద్రబాబు ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. . దీంతో పాటు ఈసారి పొత్తులతో చంద్రబాబు బరిలోకి దిగుతున్నారు.

అందుకోసం కొన్ని నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉండదు. టీడీపీ బలంగా ఉన్న యాభై నుంచి డెబ్బయి నియోజకవర్గాల్లోనే చంద్రబాబు ముందుగా అభ్యర్థులను ప్రకటించే అవకాశముందని తెలుస్తోంది. అభ్యర్థులను ఏడాది ముందుగానే ప్రకటిస్తే వారు ప్రచారాన్ని కూడా ముందుగానే ప్రారంభించి ప్రభుత్వ, స్థానిక ఎమ్మెల్యేపై వ్యతిరేకతను ప్రజలకు వివరించే వీలుంది. మొత్తం మీద చంద్రబాబు ఎన్నికలకు ఏడాది ముందే అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉండటంతో పార్టీ నేతల్లో టెన్షన్ ప్రారంభమయింది. మే నెలలో మహానాడు పూర్తయిన వెంటనే చంద్రబాబు రాజకీయంగా మరింత స్పీడ్ అవుతారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

## ఎన్టీఆర్ భారీ విగ్రహానికి వైసీపీ ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్

విజయవాడ, ఫిబ్రవరి 28, కృష్ణా జిల్లాలో ఈ పేరు చుట్టూనే రాజకీయం జరుగుతోంది. ఎన్టీఆర్‌ను ఎవరికి వారు ఓన్ చేసుకునే దిశగా అడుగులు వేస్తున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కొత్తగా ఏర్పడే విజయవాడ జిల్లాకు ఎన్జీఆర్ పేరు పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఒకవైపు ఈ ప్రక్రియ నడుస్తుండగానే మరో కీలక నిర్ణయం తీసుకుంది వైసీపీ సర్కార్. ఎన్టీఆర్ స్వగ్రామం నిమ్మకూరులో ఎన్టీఆర్ భారీ విగ్రహం ఏర్పాటుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ ప్రభుత్వ పెద్దలను కలిసి ఎన్టీఆర్ భారీ విగ్రహం పెట్టాలన్న తన ప్రతిపాదనకు ఆమోదముద్ర వేయించుకున్నారు. పనులు కూడా వీలైనంత త్వరగా ప్రారంభించాలనే ఆలోచన ఉందట. ఎన్టీఆర్ విగ్రహం పెట్టాలన్న వైసీపీ నిర్ణయం కృష్ణా జిల్లాలో హాట్ టాపిక్‌గా మారింది. టీడీపీ వ్యవస్థాపకుడైన ఎన్టీఆర్ పేరుతో జిల్లా ఏర్పాటు చేయాలని కానీ.. అలాగే ఆయన స్వగ్రామంలో భారీ ఎన్టీఆర్ విగ్రహం పెట్టాలన్న ఆలోచన కానీ ఇప్పటి వరకు తెలుగుదేశం పార్టీకి రాలేదు. కానీ ఆ పనిని వైసీపీ చేసి చూపిస్తోందనే చర్చ జరుగుతోంది. టీడీపీ విస్మరించిన ఎన్టీఆర్‌కు వైసీపీ ప్రాధాన్యం ఇస్తోందన్న అభిప్రాయం జనంలోకి వెళ్లడమే దాని లక్ష్యం. ఎన్టీఆర్ స్వగ్రామానికి నారా-నందమూరి కుటుంబ సభ్యులు వచ్చారు.. వెళ్లారు. నిమ్మకూరును నారా లోకేష్ దత్తత తీసుకున్నారు. కానీ తాత స్థాయికి తగ్గట్టుగా ఆయన స్వగ్రామంలో ఎన్టీఆర్ భారీ విగ్రహం పెట్టాలన్న కనీస ఆలోచన చేయలేక పోయారనేది చర్చ. బాలయ్య కూడా వివిధ సందర్భాల్లో నిమ్మకూరును సందర్శించి.. తాను అక్కడ తిరిగాను.. ఇక్కడ ఆడుకున్నానని చెప్పుకున్నారే తప్ప.. ఎన్టీఆర్ కీర్తిని మరింత ఇనుమడింప చేసేలా ఎలాంటి చర్యలు చేపట్టలేదనే చర్చ స్థానికంగా జరుగుతోందట. ఎన్టీఆర్ ఆయన సతీమణి బసవ తారకం చిన్న విగ్రహాలు నిమ్మకూరులోఉన్నాయి. అన్నిచోట్ల ఉన్నట్టే ఆ విగ్రహాలు ఉన్నాయి కానీ ఎన్టీఆర్ స్వగ్రామం అన్న స్థాయిలో లేవు. దాన్నే వైసీపీ పట్టుకుంది. విశ్వవిఖ్యాత పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రాముడి స్థాయి.. ఆ లెవల్లో భారీ విగ్రహం రాబోతుంది అక్కడ. ఇదే సమయంలో మరో చర్చ జరుగుతోంది. విజయవాడ నడిబొడ్డున అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు వైసీపీ నేతలు సన్నాహాలు చేస్తున్నారు. జిల్లాలోని రెండు బలమైన.. కీలక సామాజికవర్గాలకు చెందిన వారిని ప్రసన్నం చేసుకునేలా వైసీపీ వ్యూహాత్మకంగా అడుగులు వేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## తిరుమలలో ఏకాంత సేవలేనా...?



తిరుపతి, ఫిబ్రవరి 28,దేశవ్యాప్తంగా కోవిడ్ నిబంధనలు అమలులోకి రాకముందే అప్రమత్తమైంది తిరుమల తిరుపతి దేవస్థానం. జనతా కర్ఫ్యూ.. లాక్‌డౌన్ విధించకముందే టీటీడీ వాటిని అమలు చేసి చూపించింది. ఏపీలో ఒక్క కరోనా కేసు కూడా నమోదు కాకముందే 2020 మార్చి 20 నుంచి తిరుమలలో శ్రీవారి దర్శనాలు నిలిపివేశారు. ఈ క్రమంలో స్వామివారి ఉత్సవాలను ఏకాంతంగా నిర్వహిస్తోంది టీటీడీ. కొన్ని ఉత్సవాలు చేయకుండా చేతులు ఎత్తేసిన సందర్భాలు ఉన్నాయి. పద్మావతి పరిణయోత్సవాలను ఏకాంతంగా నిర్వహించాలా? భక్తుల సమక్షంలో చేయాలా అనేది తేల్చుకునేలోపే ఏడాది అయిపోయింది. ఆ ఏడాది స్వామివారికి పరిణాయోత్సవాలు లేవు. గత ఏడాది ప్రారంభంలో కోవిడ్ తీవ్రత తగ్గడంతో పరిమిత సంఖ్యలో భక్తులను మాడవీధుల్లోకి అనుమతించారు. వాహన సేవలను చేపట్టారు. ఇంతలో కోవిడ్ సెకండ్ వేవ్‌తో స్వామివారి వార్షిక ఉత్సవాలు ఏకాంతానికే పరిమితం అయ్యాయి. ప్రస్తుతం కరోనా తీవ్రత తగ్గుముఖం పట్టినా.. ఆంక్షలను కేంద్రం సరళీకరించినా.. టీటీడీ పట్టించుకోవడం లేదు. ఏకాంత ఉత్సవాల నిర్వహణ సులభంగా ఉండటంతో తిరుమల తిరుపతి దేవస్థానం వాటికే మొగ్గు చూపుతుందన్న వాదన ఉంది. ఈ వైఖరే విమర్శలకూ తావిస్తోంది. శ్రీవారు ఉత్సవ ప్రియుడు. అందుకే స్వామివారికి రోజూ నిత్యోత్సవాలు.. ప్రతివారం వారోత్సవాలు.. నెలనెలా మాసోత్సవాలు భక్తుల సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. కోవిడ్ వల్ల రెండేళ్లుగా ఆ వైభవం భక్తులకు దూరమైంది. సేవలన్నీ ఏకాంతమే. వాటిల్లో పాల్గొనే భాగ్యం కేవల పాలకపెద్దలు, ఉన్నతాధికారులు.. వారి కుటుంబ సభ్యులకే దక్కుతోంది. ప్రస్తుతం సాధారణ పరిస్థితులు నెలకొంటున్నా.. తిరుమలతోపాటు.. పరిధిలోని అనుబంధ ఆలయాల్లోనూ ప్రధాన ఉత్సవాలను ఏకాంతంగానే నిర్వహిస్తున్నారు. ఒకవైపు తెలంగాణలో కోటి మంది భక్తుల సమక్షంలో మేడారం సమక్క సారక్క జాతర జరిగినా.. శ్రీశైలం, శ్రీకాళహస్తి వంటి ప్రధాన ఆలయాల్లో శివరాత్రి బ్రహ్మోత్సవాలను భక్తుల సమక్షంలో చేపట్టేందుకు ఏర్పాట్లు చేస్తున్నా.. టీటీడీలో ఉలుకు లేదు. కపిలతీర్థం, శ్రీనివాసమంగాపురం ఆలయాల్లో ఏకాంతంగా బ్రహ్మోత్సవాలు నిర్వహించాలని నిర్ణయించింది. నిజానికి.. అనుబంధ ఆలయాల్లో ఉత్సవాలు నిర్వహిస్తే.. దర్శనం చేసుకునేది స్థానికులే. ఆ విషయం తెలిసినా నిర్ణయం మార్చుకోరు. చిత్తూరు జిల్లాలో కోవిడ్ కేసుల తీవ్రత తగ్గింది. రోజుకు 30 కేసులు కూడా నమోదు కావడం లేదు. మరి.. ఉత్సవాలను ఏకాంతంగా నిర్వహించడంలో ఉన్న ఆంతర్యం ఏంటో ఎవరికీ అంతుచిక్కడం లేదు. ఇవన్నీ పక్కన పెడితే టీటీడీ చరిత్రలో మొదటి సారిగా శ్రీవారి ఆలయంలో రథసప్తమి వేడుకలను ఏకాంతంగా నిర్వహించారు. పౌర్ణమి గరుడ సేవను మాత్రం మాడవీధుల్లోకి తీసుకొచ్చారు. ప్రస్తుతం ఏకాంత ఉత్సవాలకు ప్రామాణికం ఏంటన్నది స్పష్టత లేదు. పైగా ఏకాంత ఉత్సవాలు టీటీడీ వారి కోసమే అన్నట్టుగా మారిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా శ్రీవారి ఉత్సవాలను టీటీడీ కోసం కాకుండా.. భక్తుల కోసం నిర్వహిస్తే బాగుంటుందని సూచనలు వస్తున్నాయి. మరి.. ఆ సూచనల ప్రకారం టీటీడీ మైండ్ సెట్ మారుతుందో లేక బ్లైండ్‌గానే ముందుకెళ్తుందో చూడాలి

## అసెంబ్లీ బహిష్కరణపై తర్జనభర్జనలు

విజయవాడ, ఫిబ్రవరి 28,అసెంబ్లీ సమావేశాలకు వెళ్లాలా.. వద్దా! ఆంధ్రప్రదేశ్ టీడీపీకి ఇప్పుడిదో పెద్ద క్వశ్చన్ మార్క్. ఇదే ఇష్యూపై సమీక్షలు జరిపి నేతల అభిప్రాయాలు కూడా తీసుకున్నారు. కానీ ఓ నిర్ణయానికి రాలేక తర్జనభర్జనలు పడుతున్నారు. మార్చి మొదటి వారంలో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు మొదలయ్యే అవకాశం ఉంది. గట్టిగా వారం కూడా టైమ్ లేదు. జనరల్‌గా అయితే ప్రతిపక్ష పార్టీ ఈ సమయంలో సభలో అనుసరించాల్సిన వ్యూహాలు, ప్రభుత్వానికి సంధించాల్సిన ప్రశ్నలు, నిలదీయాల్సిన అంశాలపై ప్లాన్ చేసుకోవాలి. కానీ, ఏపీలో మాత్రం డిఫరెంట్ పరిస్థితి నెలకొంది. అసలు సమావేశాలకు హాజరుకావాలా వద్దా అనేదే తేల్చుకోలేక పోతోంది ప్రధాన ప్రతిపక్షం టీడీపీ. అయితే, తెలుగుదేశం పార్టీ తర్జనభర్జనకు ఓ కారణం ఉంది. అదే గత సంవత్సరం నవంబర్ 19న అసెంబ్లీలో జరిగిన సీన్. తన కుటుంబాన్ని వ్యక్తిగతంగా దూషించారంటూ సమావేశాలు బాయ్‌కాట్ చేశారు ఆ పార్టీ అధినేత, విపక్ష నేత చంద్రబాబు. మళ్లీ ముఖ్యమంత్రి హోదాలోనే సభలో అడుగు పెడతానంటూ శపథం చేశారు. మరి అధినేత లేకుండానే సమావేశాలకు వెళ్లాలా.. లేక అందరూ గైర్హాజరు కావాలా అనే అంశంపై ఓ క్లారిటీకి రాలేకపోతోంది తెలుగుదేశం. ఈ విషయంపై ముఖ్య నేతలతో ఇప్పటికే చర్చించారు చంద్రబాబు. వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. కొందరు అసెంబ్లీకి హాజరు కావాలని.. మరికొందరు వద్దని చెప్పారట. చంద్రబాబు వస్తే మరింత హేళన చేస్తారని.. మాట్లాడే అవకాశం కూడా ఇవ్వరని.. అందుకే దూరంగా ఉండటమే బెటర్ అని కొందరు అభిప్రాయపడ్డారట. రాష్ట్రంలో అనేక ప్రజాసమస్యలు ఉన్నాయని.. ప్రధాన ప్రతిపక్షంగా అసెంబ్లీ వేదికగా వాటిని ప్రస్తావించాలన్నది ఇంకొందరి వెర్షన్. మొత్తానికి సమావేశాల షెడ్యూల్ వచ్చిన తర్వాత టీడీఎల్పీ భేటీ నిర్వహించి ఫైనల్‌గా ఓ నిర్ణయం తీసుకుంటారని తెలుస్తోంది. ఇదిలాఉంచితే.. వైసీపీ నుంచి అప్పుడే కౌంటర్లు మొదలయ్యాయి. సీఎం అయ్యాకే మళ్ళీ సభలో అడుగుపెడతానంటూ జయలలిత స్టైల్‌లో శపథాలు చేసిన చంద్రబాబు.. మళ్లీ వెళ్లాలా, వద్దా అంటూ సమీక్షలు చేయడం ఏంటని ఎద్దేవా చేశారు వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి. అయినా చంద్రబాబుకి ఇక ఆ అవసరం రాకపోవచ్చని.. జనమే ఆయన్ను బహిష్కరిస్తారంటూ ట్వీట్ చేశారు.

## గ్లాసు వైపు చూస్తున్న వైసీపీ నేతలు

విజయవాడ, ఫిబ్రవరి 28, జనసేనలో చేరికలకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. వైసీపీలో అసంతృప్తిగా ఉన్న ద్వితీయ శ్రేణి నేతలను జనసేనలో చేర్చుకునేందుకు ప్రణాళికను సిద్ధం చేశారు. ఈ చేరికలను స్వయంగా పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ పర్యవేక్షిస్తున్నారు. జనసేనలో చేరికలు లేక చాలా కాలమయింది. ఎన్నికలు దగ్గరపడుతున్న సమయంలో చేరికలు ఉండాలని జనసేన అధినేత పవన్ కల్యాణ్ భావిస్తున్నారు. చేరికలకు గ్రీన్ సిగ్నల్... అయితే చేరికలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తే ఎవరంటే వారు వచ్చి చేరకుండా ప్రజల్లో పట్టున్న, నిజాయితీ కలిగిన నేతలను పార్టీలో చేర్చుకోవాలని పవన్ కల్యాణ్ ఆదేశించడంతో నాదెండ్ల మనోహర్ జిల్లాల వారీగా చేరికల జాబితాను తయారు చేస్తున్నారు. మార్చి లో జనసేన ఆవిర్భావ దినోత్సవం ఉంది. ఈ సందర్భంగా ఈ సభలో చేరికలకు కొంత సమయం ఇవ్వాలని జనసేనాని భావిస్తున్నారు. ఎమ్మెల్యే స్థాయి నేతలయినా సరే చేర్చుకోవాలన్న ఉద్దేశ్యంలో ఉన్నారు. జనం గుండెల్లో హీరో తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో.... ప్రధానంగా తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లోని వైసీపీ, టీడీపీ ద్వితీయ శ్రేణి నేతలు జనసేనలో చేరేందుకు ఎక్కువగా ఇష్టపడుతున్నారు. వారిలో కొందరు వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే టిక్కెట్ ను ఆశించే వారు కూడా ఉన్నారు. వీరి బ్యాక్ గ్రౌండ్, ఆర్థిక పరిస్థితిపై ఇప్పటికే జనసేన హైకమాండ్ ఆరా తీసినట్లు తెలిసింది. సదరు నేతకు ప్రజల్లో ఉన్న పలుకుబడితో పాటు, ఆయనకు ప్రజా సమస్యలపై ఉన్న అవగాహనను కూడా చేరికలలో ప్రాధాన్యతగా తీసుకోనున్నారు. ఈసారి జనసేన ఆవిర్భావ సభలో పవన్ కల్యాణ్ కొన్ని కీలక ప్రకటనలు చేసే అవకాశముందని చెబుతున్నారు. పొత్తు విషయంలో పవన్ ఈ సభలోనే ఒక క్లారిటీ ఇచ్చే ఛాన్స్ ఉందంటున్నారు. అందుకే మార్చిలో జరిగే ఈ సభకు రాజకీయంగా ప్రాధాన్యత ఉందని విశ్లేషకులు సయితం అంగీకరిస్తున్నారు. చేరికలతో పాటు బిగ్ అనౌన్స్ మెంట్ కూడా ఉంటుందన్న ప్రచారం తో జనసేన ఆవిర్భావ సభకోసం ఆసక్తిగా అన్ని రాజకీయ పక్షాలు ఎదురు చూస్తున్నాయి.

### మాజీ మంత్రి, యడ్లపాటి మృతికి చంద్రబాబు సంతాపం

అమరావతి మాజీ మంత్రి, మాజీ రాజ్యసభ సభ్యులు యడ్లపాటి వెంకట్రావు మృతి కి టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు సంతాపం తెలిపారు. సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం కలిగిన యడ్లపాటి రాజకీయ జీవితం ఎంతో ఆదర్శ ప్రాయంగా సాగిందని చంద్రబాబు అన్నారు. రాష్ట్ర మంత్రిగా, జడ్పి చైర్మన్ గా, రాజ్యసభ సభ్యునిగా పని చేసిన యడ్లపాటి...తాను చేపట్టిన పదవులకు వన్నెతెచ్చారని అన్నారు. యడ్లపాటి జీవితం ప్రతి తరానికి స్ఫూర్తిగా నిలుస్తుందని టిడిపి అధినేత అభిప్రాయ పడ్డారు. యడ్లపాటితో తనకు ఉన్న అనుబంధాన్ని చంద్రబాబు ప్రత్యేకంగా గుర్తు చేసుకున్నారు. రాజకీయాల్లో అరుదైన వ్యక్తిగా యడ్లపాటి ఎప్పటికీ గుర్తుండిపోతారని అన్నారు. యడ్లపాటి కుంటుంబ సభ్యులకు చంద్రబాబు సానుభూతి తెలియజేశారు. వెంకట్రావు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## ఎంపీల మౌనం..దేనికి అర్థం

విశాఖపట్టణం, ఫిబ్రవరి 28,ఉత్తరాంధ్ర రాజకీయాల్లో ఒకప్పుడు ఎంపీలు చాలా పవర్‌ఫుల్. పాలిటిక్స్ అన్నీ వాళ్ల కేంద్రంగానే నడిచిన చరిత్ర ఉంది. ఎర్రన్నాయుడు, నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి, పురంధేశ్వరి, సుబ్బరామిరెడ్డి, కంభంపాటి హరిబాబు వంటి వారు చక్రం తిప్పారు. ప్రజా సమస్యలపై గళం విప్పడంలోనూ? అభివృద్ధి కోసం లాబీయింగ్ చేయడంలోనూ తమదైన ముద్ర వేసుకున్నారు. ఇప్పుడున్న ఎంపీలు వాళ్లలా క్రియాశీలకంగా లేరనే టాక్ ఉంది. వీరికి జనంతో పెద్దగా సత్సంబంధాలు కనిపించవు. మీ ఎంపీ ఎవరని అడిగితే స్థానికులు ఠక్కున వారి పేరు చెప్పడం కష్టమే. ఎంపీల వృత్తులు, వారి బ్యాక్‌గ్రౌండ్ వల్ల రియల్‌టైమ్ పొలిటిషియన్లగా మారలేకపోయారనే విమర్శ ఉంది. దీంతో సొంత పార్టీలోనే ఎంపీలను ఖాతరు చేయడం లేదనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఉత్తరాంధ్ర రాజకీయాలకు గేట్ వేగా పిలుచుకునే విశాఖజిల్లాలో ఉన్న ముగ్గురు ఎంపీలు జూనియర్లు. విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ, అరకు ఎంపీ మాధవి అయితే పూర్తిగా రాజకీయాలకు కొత్త. అనకాపల్లి ఎంపీ భీశెట్టి సత్యవతి.. చాలాకాలంగా రాజకీయాల్లో ఉన్నా పదవి లభించడం ఇదే తొలిసారి. రాజకీయం ఎదిగేందుకు.. ఈ ప్రాంత అభివృద్ధిపై తమదైన మార్క్ చూపించేందుకు ఈ ముగ్గురికీ అవకాశం ఉంది. కానీ, ఎంపీలు మాత్రం అందుకు భిన్నంగా వెళ్తున్నారట. కాలుదువ్వి కొట్లాడాల్సిన చోట.. వీరంతా వన్‌టైం పొలిటిషియన్లుగా మిగిలిపోయారనే చర్చ సొంత పార్టీలోనే ఉంది. ఒక్కో ఎంపీ.. దాదాపు 15లక్షల మంది ప్రజలకు ప్రతినిధి. కేంద్రం నుంచి నియోజకవర్గానికి నిధులు రాబట్టే నాయకులు. కానీ విశాఖజిల్లా ఎంపీలకు పదవి అలంకారమనే విమర్శ బలంగా వినిపిస్తోంది. పదవుల్లో ఉన్నారంటే ఉన్నారనే అభిప్రాయమే ప్రజల్లో వ్యక్తమవుతోంది. అలాగని ఎంపీలుగా వీరు నిర్వర్తించాల్సిన బాధ్యతలు.. చేయాల్సిన పోరాటాలు లేవా అంటే చాంతాండంత ఉన్నాయి. వీటిల్లో ప్రధానమైనది రైల్వేజోన్. విభజన హామీ కింద జోన్ ప్రకటించిన కేంద్రం.. నిధుల విడుదలలో ఎంగిలి చేతితో కాకిని కొట్టినంత చొరవ కూడా తీసుకోవడం లేదు. ఇూఎ ఆస్పత్రి నిర్మాణంలో చొరవ లేదు. విశాఖకు గుర్తింపు రావడంలో కీలకమైనది స్టీల్ ప్లాంట్. 5 లక్షల మంది జీవితాలను ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ప్రభావితం చేస్తుంది. ఇప్పుడీ పరిశ్రమపై ప్రైవేటీకరణ కత్తి వేలాడుతోంది. స్థానిక ఎంపీలుగా వీరంతా ఉద్యమానికి సంఘీభావం ప్రకటించడమో.. మంత్రులను కలిశామని చెప్పడానికో పరిమితం అవుతున్నారే తప్ప గట్టిగా పట్టుబట్టి వాదించడం లేదనే విమర్శ ఉంది. ఇక రాజకీయంగా ఎమ్మెల్యేలతోనూ వీరికి సయోధ్య కుదరడం లేదు. సొంతపార్టీ ఎమ్మెల్యేలతోనే గ్రూప్ పాలిటిక్స్ నడిపేందుకు ఎంపీలు చేసిన ప్రయత్నాలు బెడిసికొట్టిన దాఖలాలు ఉన్నాయి. విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ సినిమా, రియల్ ఎస్టేట్ వ్యాపారాల్లో బిజీ. నొప్పించక తానొవ్వక అనేలా ఉండే ఎంవీవీ వచ్చే ఎన్నికల నాటికి రాజకీయాలకు దూరంగా ఉండాలనే ఆలోచన చేస్తున్నారట. కారణాలు ఏవైనా రియల్టర్‌గా వచ్చిన గుర్తింపు ఎంపీగా లభించలేదనే మథనం ఆయనలో ఉందట. పైగా వ్యాపారంలో ఉన్నప్పుడు ఏదో ఒక పార్టీకో.. కొద్దిమందికో పరిమితం కావడం సరైనది కాదనే అభిప్రాయం బలంగా నాటుకున్నట్టు చెబుతారు. ఎంవీవీకి పార్టీలో ముఖ్యనాయకుడితో గ్యాప్ ఉంది. అనకాపల్లి ఎంపీ సత్యవతికి డాక్టర్‌గా పెద్ద పేరు ఉన్నా.. రాజకీయాల్లో పార్ట్ టైం అంటారు ఆ నియోజకవర్గం జనం. ఇప్పటి వరకూ రెండు మూడు సభల్లో తప్ప.. అట్టే ప్రజలకు కనిపించలేదనే టాక్ ఉంది. అనకాపల్లి మొత్తం గ్రామీణ ప్రాంతం. ఎన్నో సమస్యలు ఏళ్లతరబడి పట్టి పీడిస్తున్నాయి. వీటిపై ఎంపీ దృష్టి పెడితే కొన్నింటికైనా పరిష్కారం లభించే అవకాశం ఉంది. ఆ దిశగా సత్యవతి సీరియస్‌గా చొరవ తీసుకోవడం లేదట. అనకాపల్లి ఎమ్మెల్యే అమర్నాథ్ వర్గం.. సత్యవతి గ్రూప్ మధ్య విభేదాలు ఉన్నాయి. ఆధిపత్యం కోసం కోల్డ్‌వార్ కొనసాగుతోంది. గొడ్డేటి మాధవి.. అరకు ఎంపీగా అత్యధిక మెజారిటీతో గెలిచారు. ఈ రెండున్నరేళ్లలో ఆమె ఎలుగెత్తి ఏనాడూ ఏ సమస్యను చెప్పిన దాఖలాలు లేవు. పేరుకు పర్యాటక ప్రాంతమైనా గిరిజనుల అగచాట్లు అన్నీఇన్నీ కావు.

## ఏపీలో ఆగని రాజకీయ హత్యలు

ఒంగోలు, ఫిబ్రవరి 28, సిపిఐ సీనియర్ నాయకుడు కే. నారాయణ ఆంధ్ర ప్రదేశ్‌లో రోజు రోజుకు దిగజారి పోతున్న శాంతి భద్రతల పరిస్థితి పట్ల ఆందోళన వ్యక్త పరిచారు.రాష్ట్రంలో మరిన్ని రాజకీయ హత్యలు జరిగే అవకాశం ఉందని సంచలన ప్రకటన చేశారు. ముఖ్యంగా, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బాబాయి, మాజీ మంత్రి, మాజీ ఎంపీ వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు విచరణంలో వెలుగు చూస్తున్న అంశాలు ఆందోళన కలిగించే విధంగా ఉన్నాయని, రాష్ట్రంలో మరిన్ని రాజకీయ హత్యలు జరిగే ప్రమాదం ఉందని అన్నారు. వివేకా హత్యకేసు దర్యాప్తు చేస్తున్న... సీబీఐ అధికారుల మీదే రాష్ట్ర ప్రభుత్వం కేసులు పెడుతోందని ఆరోపించారు. ఈ పరిస్థితిని చూస్తే, ప్రభుత్వం ఎవరినో రక్షించే ప్రయత్నం చేస్తోందని పిస్తోందని నారాయణ అన్నారు. వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో ఏం జరిగిందో అందరికీ అంతా అర్థమైపోయిందని ఈ విషయంలో జగన్ రెడ్డి కుటుంబం నైతిక బాధ్యత వహించాల్సిందేనని స్పష్టం నారాయణ స్పష్టం చేశారు. కుటుంబ రాజకీయ కలహాలు నేపథ్యంగా సాగుతున్న రాజకీయ హత్యలు ఇంతటితో ఆగవని.. భవిష్యత్‌లో కూడా రాజకీయ ప్రయోజనాల కోసం హత్యలు జరుగుతాయని నారాయణ అన్నారు. వీటిని నివారించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని ఆయన స్పష్టం చేశారు. రాజకీయ హత్యలు జరగకుండ కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. అదలా ఉంటే నిజంగానే సిపిఐ నారాయణ అనుమానిస్తునట్లుగానే వివేకా హత్య కేసు విచారణలో వెలుగు చూస్తున్న విషయాలు పలు అనుమానాలకు తావిచ్చేలా ఉన్నాయని,రాజకీయ నాయకులు, విశ్లేషకులే కాదు, సామాన్య పజలు కూడా ఆందోళన వ్యక్త పరుస్తున్నారు,నిజానికి ఇదొకటే కాదు, రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి, హింసా రాజకీయాలకు పాల్పడుతోందనే ఆరోపణలున్నాయి. జగన్మోహన రెడ్డి ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన వెంటనే ప్రజావేదికను కూల్చి వేశారు, ఇక అది మొదలు, తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు , నాయకులపై దాడులు, పట్టపగలు నడి రోడ్డు హత్యలు, మాన భంగాలు వంటినేరాలు పెరిగిపోతూనే ఉన్నాయనేది కాదనలేని నిజం. జగన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది మొదలు పది మండికి పైగా టీడీపీ నాయకులు హత్యకు గురయ్యారని స్వయంగా ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు పలుమార్లు ఆరోపించారు. ఇక నాయకుల అరెస్టులు, పార్టీ కార్యాలయాల పై దాడుల విషయం అయితే చెప్పనే అక్కర లేదు.అందుకే, ఒక్క నారాయణే కాదు, పలువురు రాజకీయ నాయకులు, సామాన్య ప్రజలు కూడా కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని కోరుకుంటున్నారు.

## 33 వ డివిజన్ నుండి జనసేనలోకి 50 కుటుంబాలు చేరిక

నెల్లూరు ఫిబ్రవరి 28 నెల్లూరు గ్రామీణ నియోజవర్గ పరిధిలోని 33 వ డివిజన్, వెంగళరావు నగర్, ఏ బ్లాక్ నివాసులైన చిన్న రాజా, శంకర్ మరియు వారి సన్నిహితులు సుమారు 50 మంది పైగా జనసేన పార్టీలో చేరారు. స్థానిక వెంగళరావు నగర్ ఏ బ్లాక్ 15వ వీధి సెంటర్ నందు జనసేన పార్టీలోకి చేరికల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు చెన్నారెడ్డి మనుక్రాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయసాధనకు భాగస్వాములుగా జిల్లాలోని పలు ప్రాంతాలలో జనసేనలోకి యువత నూతనంగా చేయడం జరుగుతుందన్నారు. పార్టీలో లో కొత్త పాతల సమన్వయ కలయికతో జిల్లాలో జనసేన పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో వైకాపా పాలనతో సామాన్య ప్రజల జీవనం కడు దీన పరిస్థితుల్లో ఉందన్నారు. అమ్మబోతే అడవి- కొనబోతే కొరివి అన్న చందంగా రాష్ట్రంలో వ్యవసాయ రైతుల పరిస్థితి ఉందన్నారు. ఆకాశ వండుతున్న ధరలు, రోజురోజుకు పెరుగుతున్న చమురు ధరలు, హెచ్ మీరుతున్న నిరుద్యోగ సమస్యలతో రాష్ట్ర ప్రజలు వైకాపా ప్రభుత్వ నియంతృత్వ పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు అవుతున్నారని పేర్కొన్నారు. 2024 ఎన్నికల్లో రాష్ట్రంలో జనసేన అధికారంలోకి తప్పకుండా వస్తుందని, దీనికోసం రాష్ట్ర ప్రజలు ఎదురు చూస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా పార్టీలోకి నూతనంగా చేరిన వారిని పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు. అనంతరం పార్టీలో చేరిన చిన్న రాజా, శంకర్ మాట్లాడుతూ జనసేన పార్టీ యువజన నాయకులు గునుకుల కిషోర్ ప్రోత్సాహంతో మను క్రాంత్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరడం సంతోషకరంగా ఉందన్నారు. పార్టీ నియమ నిబంధనలకులోబడి పనిచేస్తూ,పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా రాజా ,శంకర్ ఆధ్వర్యంలో తొలుత స్థానిక డైక్రాస్ రోడ్డు నుండి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మనుక్రాంత్ రెడ్డికి, కిషోర్ కి మహిళలు హారతి పట్టి ఘనంగా ఆహ్వానించారు .ఈ కార్యక్రమంలో మునిరాజా, శివ, గోపి, సురేష్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ సంబంధానికి అడ్డుగా ఉందని కూతుర్ని హతమార్చిన తల్లి

### ఆత్మహత్యగా చిత్రీకరణ

### కేసును ఛేదించిన బద్వేల్ పోలీసులు

బద్వేలు మానవత్వం మంట కలిపేలా తన అక్రమ సంబంధానికి అడ్డుగా ఉందని కన్న కూతురునే ప్రియుడితో కలిసి హత్య చేసిన ఒక తల్లి కిరాతకం ఇది.ఐదు నెలల క్రితం బద్వేలు మండలం లో జరిగిన ఈ హత్య అర్బన్ సీఐ కె రామచంద్ర అ ఆధ్వర్యంలో పోలీసులు చేధించారు ఇందుకు సంబంధించిన వివరాలు ఆదివారం మధ్యాహ్నం సి ఐ రామచంద్ర అర్బన్ ఎస్ఐ కత్తి వెంకటరమణతో కలసి విలేఖర్లకు తెలిపారు బద్వేలు మండలం లక్ష్మి పాలెం గ్రామానికి చెందిన 17 సంవత్సరాల సుజాత అనే వ్యక్తి 4 నెలల క్రితం బావిలో శవమై కనిపించింది తండ్రి గానుగపెంట వెంకటయ్య చేసిన ఫిర్యాదు మేరకు అప్పట్లో అర్బన్ పోలీసులు కేసు నమోదు చేశారు పోలీసులు ఫిర్యాదుపై లోతుగా విచారించారు సుజాత తనకు తానుగా ఆత్మ హత్య చేసుకోలేదని నిర్ధారణకు వచ్చారు తండ్రి వెంకటయ్య తాగుడు భరించలేక సుజాత బావిలో దూకి ఆత్మహత్య చేసుకుందని అప్పట్లో విపరీతంగా ప్రచారం జరిగింది కానీ సుజాత తల్లి రమణమ్మ గత కొంత కాలంగా అదే గ్రామానికి చెందిన సీనయ్య తో అక్రమ సంబంధం పెట్టుకుంది సుజాత ఇందుకు అడ్డుగా నిలిచింది సీనయ్య తో అక్రమ సంబంధం వదులుకోవాలని పలుమార్లు సుజాత తల్లి రమణమ్మ కు చెప్పింది కానీ రమణమ్మ అక్రమ సంబంధాన్ని కొనసాగిస్తూనే వచ్చింది దీంతో తల్లి కూతుర్ల మధ్య అప్పుడప్పుడు ఘర్షణలు జరుగుతూ ఉండేవి ఈ క్రమంలో తన అక్రమ సంబంధానికి కూతురు అడ్డుగాఉందని భావించిన రమణమ్మ సుజాతను హత్య చేసేందుకు నిర్ణయించుకుంది గత ఏడాది అక్టోబర్ 16వ తేదీ రాత్రి ఎనిమిది గంటల ప్రాంతంలో మంచంపై నిద్రపోతున్న సుజాతను తల్లి రమణమ్మ ఆమె ప్రియుడు సీనయ్య కలిసి హతమార్చారు

# పెరుగుతున్న రియల్ ఎస్టేట్...




భీమవరం, ఫిబ్రవరి 28,కొత్తగా ఏర్పడే పశ్చిమ గోదావరి జిల్లాకు భీమవరాన్ని జిల్లా కేంద్రంగా ప్రకటించడంతో పట్టణంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరందుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. చాన్నాళ్ల నుంచే భీమవరం పట్టణం చుట్టుపక్కల ప్రాంతాల్లో భారీగా రియల్ ఎస్టేట్ వ్యాపారాలు జరుగుతున్నాయి. ఇప్పుడు భీమవరం జిల్లా కేంద్రం కానుండడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారానికి వరం అంటున్నారు వ్యాపారాలు.. భీమవరం జిల్లా కేంద్రం కానుండడంతో రియల్ వ్యాపారులు మంచి జోరు మీద ఉన్నారు. ఇప్పటికే భీమవరం మున్సిపాలిటీలో కొన్ని గ్రామాలు విలీనం కావడంతో ఆయా గ్రామాల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం సన్నాహాలు చేసుకున్నారు. ఇక జిల్లా కేంద్రం కూడా భీమవరం కావడంతో భీమవరం దగ్గరలోని భూముల కొనుగోలు కోసం వేట సాగిస్తున్నారు. దాంతో భూముల ధరలకు రెక్కలు వస్తున్నాయి. భీమవరం పట్టణానికి అనుకుని ఉన్న విస్సాకోడేరు, కుముదవల్లి, గొల్లలకోడేరు గ్రామాల్లో ఇప్పటికే రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగా సాగుతుంది. ఈ గ్రామాలు భీమవరంలో వీలీనం కాలేదు. అయితే ఈ గ్రామాల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం కోట్లలో జరుగుతుంది. భూముల ధరలు కూడా భారీగా పెరిగింది. ఇప్పుడు రియల్ వ్యాపారులు తమ దృష్టి వీలిన గ్రామాలపై పెట్టారు. భీమవరం మున్సిపాలిటీలో వీలినమైన రాయలం, తాడేరు, చినఅమిరం, కొవ్వాడ అన్నవరం గ్రామాల్లో రియల్ ఎస్టేట్ కోసం భారీగా భూములను కొనుగోలు చేయడానికి వ్యాపారులు అసక్తి చూపుతున్నారు. భీమవరంలో జిల్లా కేంద్ర కార్యాలయాలు ఎక్కడ పెట్టినా ఈ గ్రామాల నుంచి కేవలం కిలోమీటరు నుంచి 3 కిలోమీటర్లు దూరంలో ఉంటాయి.భీమవరం పరిసరాల ప్రాంతాల్లో ఇంతవరకు ఎకరం భూమి సుమారు రూ.80 లక్షల నుంచి రూ.కోటి వరకూ ఉంది. ఇప్పుడు భీమవరం జిల్లా కేంద్రం కావడంతో ఆయా ప్రాంతాలల్లో దూరం బట్టి ఎకరం సుమారు రూ.కోటి నుంచి రూ.2 కోట్ల వరకు ధర పలుకుతుందని రియల్ వ్యాపారులు అంటున్నారు. భీమవరం జిల్లా కేంద్రం కావడంతో భీమవరం, పరిసరాల ప్రాంతాల్లో స్థలాలు ఉన్న సామాన్యుడి దగ్గర నుంచి ధనికుల వరకు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. భీమవరంలో కనీసం రెండు సెంట్ల స్థలం ఉంటే బాగుంటుందని భావించి సామాన్యులు అప్పులు చేసి స్థలాలు కొనుగోలు చేయగా.. ఆర్థిక పరిస్థితి బాగున్నవాళ్లు వారుండే గ్రామాల్లోని స్థలాలు, భూమి అమ్మి భీమవరంలో స్థలాలు కొనుగోలు చేశారు. మొన్నటి వరకు భీమవరం కార్పొరేషన్ అవుతుందని సంతోషంగా ఉన్నారు. నేడు ఏకంగా జిల్లా కేంద్రం కావడంతో వారి సంతోషం మరింత రెట్టింపైంది. భీమవరం పట్టణానికి సంబంధించి స్థానిక ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పట్టణంలోని పేదవాళ్లకు ఇంటి స్థలం ఇవ్వడం కోసం సుమారు 180 ఎకరాలు సేకరించారు. సుమారు 9 వేల మందికి సెంటు భూమి చొప్పున స్థలం ఇచ్చారు. విస్సాకోడేరు, గునుపూడి రెండు లేవుట్లలో సెంటు సుమారు 3 నుంచి 4 లక్షలు ఉంది. నేడు జిల్లా కేంద్రం భీమవరం కావడంతో భూములు ధరలు పెరుగుతున్న నేపథ్యంలో పేదవాడికి ఇచ్చి సెంటు స్థలం మరింత పెరుగుతుంది. భీమవరం జిల్లా కేంద్రం కావడం మొన్నటి వరకు ఇంటి జాగా లేని పేదవాళ్లకు వరంగా మారింది.భీమవరం జిల్లా కేంద్రం కావడంతో రియల్ ఎస్టేట్‌కు ఏంతో ప్రయోజనకరం. భూమి మీద పెట్టుబడి పెట్టేవాళ్లకు భీమవరం మంచి ప్రాంతం. ఇప్పటికే కార్పొరేషన్‌గా మారడానికి సిద్ధంగా ఉన్న పట్టణం ఇప్పుడు జిల్లా కేంద్రం కావడంతో భీమవరంలో స్థలాల కొనుగోళు పెరుగుతాయి. దాంతో రియల్ ఎస్టేట్ వ్యాపారం బాగుటుందని భావిస్తున్నామన్నారు.

## సంగం డెయిరితో యడ్లపాటి వెంకట్రావు అనుబంధం విడదీయరానిది



**- ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్**

వడ్లమూడి సంగం డెయిరితో రైతు భాందవుడు యడ్లపాటి వెంకట్రావు అనుబంధం విడదీయరానిదని, వ్యవస్థాపక ఛైర్మన్ గా సంగం డెయిరి అభివృద్ధికి ఆయన చేసిన సేవలు మరువలేనివని ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ అన్నారు. రాజకీయ కురువృద్ధుడు, మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత యడ్లపాటి వెంకట్రావు మృతి బాధాకరమని తెలిపారు. ప్రజాప్రతినిధిగా ప్రజలకు, రైతు నాయకుడిగా వ్యవసాయ రంగం అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని ఆయన కొనియాడారు. సంగం డెయిరి, జంపని షుగర్ మిల్లుల ఏర్పాటులో వెంకట్రావు గారి కృషి మరువలేనిదని తెలిపారు. సంగం డెయిరి వ్యవస్థాపక ఛైర్మన్ గా పనిచేశారని అన్నారు. ఆయన 14 జూన్ 1977 నుండి 31 మార్చి 1978 మధ్యకాలంలో డెయిరి ఛైర్మన్ పదవిలో కొనసాగారని తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాలకు సరియైన రోడ్డు సౌకర్యం లేని ఆరోజుల్లో గుంటూరు జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా పర్యటించి, జిల్లాలోని పలు గ్రామాలలో పాల సంఘాల ఏర్పాటు చేయటం కోసం ఆయన ఎనలేని కృషి చేశారని తెలిపారు. సంగం డెయిరి అభివృద్ధికి ప్రతిక్షణం తపించిన ఆయన జిల్లాలో పాడిరైతుల అభివృద్ధికి పునాదులు వేశారని చెప్పారు. 1978లో నాటి ముఖ్యమంత్రి చెన్నారెడ్డి మంత్రివర్గంలో వ్యవసాయ శాఖ మంత్రిగా పదవీ భాధ్యతలు చేపట్టిన ఆయన సంగం డెయిరి ఛైర్మన్ పదవికి రాజీనామా చేశారని తెలియజేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిగా పనిచేసిన ఆయన సంగం డెయిరి అభివృద్ధికి తనవంతు ప్రోత్సాహాన్ని, తోడ్పాటును అందించారని తెలిపారు. తరువాత కాలంలో మాతండ్రి గారైన స్వర్గీయ ధూళిపాళ్ళ వీరయ్య చౌదరి గారు ఛైర్మన్ గా ఎన్నిక కావటంలోనూ ఆయన కీలకపాత్ర పోషించారని చెప్పారు. పాడిరైతుల అభివృద్ధి కోసం విలువైన సూచనలు, సలహాలు అందించి డెయిరి విస్తరణ, పాడి రైతాంగ అభివృద్ధికి పాటుపడిన ఆయన మన నుండి దూరమవడం తీరని లోటని నరేంద్ర కుమార్ అన్నారు. తెలుగుదేశం పార్టీకి క్రియాశీల నాయకుడిగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా, పార్లమెంట్ సభ్యునిగా రాష్ట్ర అభివృద్ధికి ఆయన ఎనలేని కృషి చేశారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కీలక పదవులను అధిరోహించిన ఆయన తెలుగు దేశం పార్టీలో పొలిట్ బ్యూరో సభ్యునిగా, తెలుగు రైతు అధ్యక్షునిగా, గుంటూరు జిల్లా పరిషత్ ఛైర్మన్ గా ,రాజ్యసభ సభ్యునిగా ప్రజలకు,పార్టీకి విశేష సేవలందించారని నరేంద్ర కుమార్ వివరించారు. శత వసంతాలను పూర్తి చేసుకొని సుఖ సంతోషాలతో 104 ఏళ్ల నిండైన జీవితాన్ని గడిపిన ఆయన నేటితరం నాయకులకు స్ఫూర్తి దాయకమని అన్నారు. పాత తరం, కొత్త తరం రాజకీయ నాయకులకు ఆయన వారధి లాంటి వారని అన్నారు. వెంకట్రావు గారి మృతి రైతాంగానికి, తెలుగుదేశం పార్టీకి, వ్యక్తి గతంగా తమ కుటుంబానికి తీరని లోటని, ఆత్మ బంధువు లాంటి ఆయనను కోల్పోవటం బాధాకరమని తెలిపారు. ఆయన పవిత్రాత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ కుటుంబ సభ్యులకు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ తన ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేశారు.

## రౌడీషీటర్ల కోసం విజయవాడ పోలీసుల వినూత్న ఆలోచన

విజయవాడ రౌడీషీటర్లను ఎప్పుడు పట్టుకుని అరెస్ట్ చేద్దామా అని ఎదురుచూసే పోలీసులు.. కొత్త ఆలోచనతో ముందుకు వచ్చారు. రౌడీషీటర్లలో సత్ప్రవర్తన తీసుకొచ్చి వారికి ఉద్యోగాలు కల్పించేందుకు ఏకంగా జాబ్ మేళానే చేపడుతున్నారు. దీనికి వేదికగా విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య మున్సిపల్ స్టేడియం నిలువనున్నది. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్ద సహకారంతో మార్చి 5న ప్రత్యేకంగా జాబ్ మేళా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. బెజవాడ పోలీసులు వినూత్నంగా రౌడీ షీటర్లకు జాబ్ మేళా చేపట్టాలని నిర్ణయించారు. సోమవారం పెద్ద ఎత్తున రౌడీ షీటర్లతో సమావేశం నిర్వహించారు. విజయవాడలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో డీసీలు, బీసీలు, సస్పెక్ట్‌లు, రౌడీ షీటర్లకు ఆయా పోలీస్ స్టేషన్ల ఇన్‌స్పెక్టర్లు కౌన్సెలింగ్ ఇచ్చారు.గంజాయి, గుట్కా, మద్యం, ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ఎలాంటి నేరాలకు పాల్పడకుండా నేర ప్రవృత్తిని మాని మంచి నడవడికతో మెలగాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు నగర బహిష్కరణ చేపడతామని హెచ్చరించారు. సత్ప్రవర్తన కలిగిన వారి పేరిట ఉన్న షీట్‌లను ఎత్తివేసి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు విజయవాడ వెస్ట్‌జోన్ డీసీపీ బాబూరావు తెలిపారు. నేరస్థులలో మార్పు తీసుకొచ్చే దిశగా సన్నాహాలు చేస్తున్నట్లు చెప్పారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలలో రౌడీ షీటర్లు పాల్గొనకుండా సాధారణ జీవితాన్ని గడిపేందుకు ఈ జాబ్ మేళా దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు.

# 21వ రోజులకు చేరిన వీఆర్ఏ ల రిలే నిరాహార దీక్షలు

తుగ్గలి ఏపీ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘము రి. నం.59/86 రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు వీఆర్ఏ ల డిమాండ్స్ సాధన కోసం మండల కేంద్రాలలో గత 08/02/2022 నుండి రిలే నిరాహార దీక్షలో భాగంగా 21వ రోజు సోమవారం 28/02/2022 తుగ్గలి మండల కేంద్రంలోని మూడు రోడ్ల కూడలి దగ్గర వీఆర్ఏల డిమాండ్స్ ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ రాస్తారోకో,మానవహారం నిర్వహించడం జరిగింది.ఇందులో ముఖ్యంగా వీఆర్ఏ ల ప్రధాన డిమాండ్లు ఏమనగా కనీస వేతనం 21000 వేలు ఇవ్వాలని,అర్హులైన వీఆర్ఏ లకి ప్రమోషన్స్ ఇవ్వాలని,నామినిగా పనిచేస్తున్న వారిని రెగ్యులర్ విఆర్ఏ లుగా నియమించాలని,

వీఆర్ఎలకు పే స్కేల్ ఇచ్చి పిఆర్సి వర్తింపచేయాలని,ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేసి పై డిమాండ్స్ తొ కూడిన నినాదాలు చేస్తూ తుగ్గలి మండల వీఆర్ఏల సంఘము అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వీఆర్ఏల పట్ల మొండి వైఖరిని విడనాడి వెంటనె రాష్ట్ర కమిటీని చర్చలకు పిలిచి వీఆర్ఏల న్యాయమైన డిమాండ్స్, వీఆర్ఏ లకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలని నెరవేర్చాలని వారు డిమాండ్ చేసారు. వీఆర్ఏల రాస్తారోకోలో తుగ్గలి మండలం రైతు సంఘము నాయకులు రంగస్వామి,సీఐటీయూ మండల కార్యదర్శి ప్రతాప్,మండలం లోని వీఆర్ఎలు,శేఖర్,మస్తాన్,హంపయ్య, రాజశేఖర్,చెన్నయ్య,రంగన్న,రాజు,శ్రీనివాసులు, జయలక్ష్మి,మధు,నరసింహా,సూరి,శివ, రామాంజినేయులు,రామచంద్ర,నాగరాజు, మరియు మండలంలోని వీఆర్ఏ లు తదితరులు పాల్గొన్నారు.

## ఈతకు వెళ్లిన విద్యార్థులు మృతి

ఒంగోలు ఫిబ్రవరి 28,ఈతకువెళ్లి ముగ్గురు విద్యార్థులు మృతిచెందిన ఈ ఘటన ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం ఎం.నిడమానూరులో నెలకొంది. వాసు(15), జగన్ (12), మహేశ్ (13) లు నిడమానూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్నారు. ఆదివారం స్కూల్ కి సెలవు కావడంతో మధ్యాహ్నం వేళ క్రికెట్ ఆడేందుకు వెళ్లారు. గ్రామ శివారులోని వాగులో స్నానం చేద్దామని దిగారు. సాయంత్రమైనా పిల్లలు ఇంటికి రాకపోవడంతో తల్లిదండ్రులు చుట్టుపక్కల వెతికారు. ఆచూకీ తెలియకపోవడంతో పిల్లల్ని వాగువద్ద చూసినట్లు ఎవరో చెప్పగా.. అక్కడికి వెళ్లి చూశారు. అయినా పిల్లలు కనిపించలేదు. పోలీసులకు సమాచారం ఇవ్వగా.. గజఈతగాళ్లతో వాగులో గాలింపు చర్యలు చేపట్టగా సోమవారం ఉదయం ముగ్గురి మృతదేహాలు లభ్యమయ్యాయి. విద్యార్థుల మృతితో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

## రౌడీ షీటర్ దారుణ హత్య

గన్నవరం ఫిబ్రవరి 28, కృష్ణాజిల్లా గన్నవరం లో దారుణ హత్య జరిగింది. రామవరపాడు పైవంతెన సమీపంలో రౌడీ షీటర్ అద్దంకి మోహన్ హత్యలకు గురయ్యాడు. ఫ్లైఓవర్ ఓవర్ బ్రిడ్జి వద్ద రక్తపు మడుగులో పడి ఉన్న యువకుడిమృతదేహం పడివుందని పోలీసులకు సమాచారం అందడంతో వారు ఘటనా స్థలికి చేరుకున్నారు. మృతుడిని గుర్తించారు. బ్లేడ్ బ్యాచ్ సభ్యులు హత్య చేసి వుంటారు అనే అనుమానం సపోలీసులు వ్యక్తం చేస్తున్నారు. గన్నవరం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## శివ నామస్మరణతో మారు మ్రోగుతున్న నల్లమల అడవి

### అటవీమార్గంలో శ్రీశైలానికి వేలాదిగా తరలివెళ్తున్న భక్తులు

కర్నూలు శ్రీశైల క్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. దేవాదిదేవుడిని తనివితీరా దర్శించుకునేందుకు నల్లమల అడవి మార్గం గుండా కాలినడకన శివస్వాములు, సాధారణ భక్తులు లక్షలాది సంఖ్యలో తరలివస్తున్నారు . నల్లమల ప్రాంతం ఓంకారనాదంతో ప్రతిధ్వనిస్తోంది. శివరాత్రి సమీపిస్తుండటంలో రాయలసీమ,కోస్తా, తెలంగాణ,కర్ణాటక ప్రాంతాల నుండి మహిళలు, వృద్ధులు,చిన్నారులు శ్రీశైలమల్లన్న తండ్రి అదుకో అంటూ ఆర్తితో పిలుస్తూ శ్రీగిరి కొండకు చేరుకుంటున్నారు. నల్లమల అరణ్యం గుండా కాలినడకన వస్తున్న వారికి దేవస్థానం పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పించింది. ఆత్మకూరు సమీపంలోని వెంకటాపురం గ్రామం వద్ద మంచినీటి సౌకర్యం గతం కంటే బాగుందని భక్తులంటున్నారు.నల్లమల బాటలన్నీ మల్లన్న సన్నిధి వైపే శివస్వాముల భజనలతో మార్మోగుతున్న శ్రీశైలం వైద్య సదుపాయాలు బాగున్నాయని అడవి మార్గంలో బీమకొలను మీదుగా కొండెక్కి శివ స్వాములు పాదయాత్ర నడుచుకుంటూ వస్తున్నారు. దేవస్థానం అధికారులు లక్షల రూపాయలు ఖర్చుపెట్టి కాలినడకన వచ్చే నల్లమల నుండి వచ్చే భక్తులకు వైద్య సౌకర్యాలు కల్పించారు. అలాగే పలువురు దాతలు మజ్జిగ, పండ్లు, అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు

## టీటీడీ బోర్డులో ప్రత్యేక ఆహ్వానితుల విచారణ

### మార్చి 11 కు వాయిదా

తిరుపతి ఫిబ్రవరి 28 టీటీడీ బోర్డులో ప్రత్యేక ఆహ్వానితుల నియామకంపై హైకోర్టులో ఈరోజు విచారణ కొనసాగింది. బీజేపీ నాయకుడు భానుప్రకాశ్‌తో తోపాటుదాఖలు చేసిన పిటిషన్‌పై ఈ రోజు ఏపీ హైకోర్టులో విచారణ జరిగింది. గతంలో ఇచ్చిన జీవోలపైన కోర్టులో కేసు జరుగుతుండగా అదే అంశంపై ఆర్డినెన్స్ ఎలా తీసుకొస్తారని ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది . ప్రత్యేక ఆహ్వానితుల విషయంపై హైకోర్టు గతంలో స్టే ఇచ్చిందన్న పిటిషనర్ తరుపున న్యాయవాది వాదించగా ప్రత్యేక ఆహ్వానితులను నియమించబోమని ప్రభుత్వ న్యాయవాది పేర్కొన్నారు. దీంతో ఇరు వాదనలు పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు ధర్మాసనం విచారణ మార్చి 11 వరకు వాయిదా వేసింది. గతంలో టీటీడీకి బోర్డు మెంబర్లతో పాటు మరో 52 మందిని ప్రత్యేక ఆహ్వానితులుగా నియమిస్తూ ఆర్డినెన్సును జీవను తీసుకొచ్చింది. ఈ ఆర్డినెన్సును సవాలు చేస్తూ ఇద్దరు పిటిషన్లు దాఖలు చేశారు. ప్రత్యేక ఆహ్వానితుల్లో నేర చరితులున్నారని , పెద్ద సంఖ్యలో ఆహ్వానితులను నియమించడం సరికాదంటూ పిటిషన్లో పేర్కొన్నారు.

## ఘనంగా ముగిసిన శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలు

తిరుపతి శ్రీనివాస మంగాపురంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో బ్రహ్మోత్సవాలు ముగిశాయి. ఈ సందర్భంగా చివరి రోజైన సోమవారం ఉదయం చక్రస్నానం శాస్త్రోక్తంగా నిర్వహించారు. కరోనా నిబంధనల నేపథ్యంలో ఆలయంలో పవిత్ర జలం నింపిన గంగాళంలో ఏకాంతంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు శ్రీ బాలాజి రంగాచార్యులు ఆధ్వర్యంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీకల్యాణ వేంకటేశ్వస్వామివారికి, శ్రీ సుదర్శన చక్రత్తాళ్వార్లకు స్నపనతిరుమంజనం వైభవంగా నిర్వహించారు. అనంతరం చక్రస్నానం జరిగింది. ఇందులో విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, ముఖ ప్రక్షాళన, ధూపదీప నైవేద్యం, ఛత్ర ఛామర వ్యజన దర్పణాది నైవేద్యం, రాజోపచారం నిర్వహించారు. అర్ఘ్యపాద నివేదనలో భాగంగా పాలు, తేనె, కొబ్బరి నీళ్లు, పసుపు, గంధంతో స్నపనం నిర్వహించారు. శంఖనిధి, పద్మనిధి, సహస్రధార, కుంభధారణలతో వైఖానస ఆగమోక్తంగా స్నపనం నిర్వహించారు.ఈ సందర్భంగా ఉపనిషత్తులు, దశశాంతి మంత్రాలు, పురుషసూక్తం, శ్రీసూక్తం, భూసూక్తం, నీలాసూక్తం, విష్ణుసూక్తం వంటి పంచసూక్త మంత్రాలు, అభిషేక సమయంలో అనుసంధానం చేసే వేదాలను వేదపారాయణదారులు పారాయణం చేశారు. ఈ వేడుకలో ఒక్కో క్రతువులో ఒక్కో రకమైన ఉత్తమ జాతి పుష్ప మాలలను స్వామి, అమ్మవార్లకు అలంకరించారు. రాత్రి 7 నుంచి 8 గంటల వరకు నిర్వహించే ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. ఈ కార్యక్రమంలో జెఈవో వీరబ్రహ్మం దంపతులు, డీఎఫ్‌వో శ్రీనివాసులు రెడ్డి, ఆలయ డిప్యూటీ ఈవో శాంతి, ఏఈవో గురుమూర్తి, సూపరింటెండెంట్ చెంగల్రాయలు పాల్గొన్నారు.

# ఒకే ఇంటికి రెండు ఇంటిపన్నులు స్పందన లో ఫిర్యాదు

## నంద్యాల సబ్ కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్

నంద్యాల ఫిబ్రవరి 28 ( విభారె) :-స్పందన కార్యక్రమానికి16 వినతులు అందినాయి అని నంద్యాల సబ్ కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. సోమవారం నంద్యాల సబ్ కలెక్టర్ కార్యాలయం లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమము నిర్వహించారు. ఈకార్యక్రమం లో నంద్యాల సబ్ కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్. సబ్ కలెక్టర్ కార్యాలయం పరిపాలనాధికారి హరినాథ్ రావు .లతోకలసి వినతిదారుల నుండి వినతులు స్వీకరించారు.నంద్యాల పట్టణం చాంద్ బాడ నివాసి షేక్ మహమ్మద్ నియామతునిష. నాకు చాంద్ బాడ యందు ఇంటి నెంబర్ 4-88-1 కి ఇంటి పన్ను విధించారు కాని ఇదే ఇంటికి ఇంకో ఇంటి పన్ను విధిస్తున్నారు అనగా ఒకటే ఇంటికి రెండు పన్నులు వేస్తున్నారు దయతో న్యాయం చేయగలరని మనవి చెసారు. . నంద్యాల మండలం చాబోలు గ్రామం నివాసి షేక్ జైనాబి నేను గత 22 సంవత్సరాల నుండి చాబోలు గ్రామంలో నివాసం ఉంటున్న నాకు 22 సంవత్సరాల క్రితమే మ్యారేజ్ అయింది కానీ మ్యారేజ్ అయినా 12 సంవత్సరాలకు నా భర్త మరణించాడు నేను అనాథను నాకు పింఛన్ కూడా రావడం లేదు దయతో నాకు పింఛన్ ఇప్పించండి.కార్యక్రమానికి ఎక్కువ శాతం భూ తగాదాల గురించి. భూములను ఆన్లైన్లో నమోదు చేయించాలని. భూములను ఆక్రమించుకున్నారని. భూములను కొలతలు వేయించి అడంగల్ నందు



భూముల వివరాలు నమోదు చేయాలని. అత్తమామలు వేధిస్తున్నారని. నేను అనాథను నాకు ఉపాధి కల్పించాలని. కోరుతూ తదితర వినతులు అందినాయి అన్నారు. ఈరోజు జరిగిన స్పందన కార్యక్రమాని కి16 వినతులు అందినాయని అన్నారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.


# శివరాత్రి పర్వదిన ఉత్సవాలకు ముస్తాబైన బోడబండ పుణ్యక్షేత్రం





తుగ్గలి: ఫిబ్రవరి 28 ( విభారె) : తుగ్గలి మండల పరిధిలోని ఉప్పరపల్లి గ్రామ సమీపంలోనే బోడబండ పుణ్యక్షేత్రంలో ఉన్న తిమ్మ గురుడు స్వామి మరియు పకీరప్ప స్వామి ఆలయం శివరాత్రి పర్వదిన ఉత్సవాలకు ముస్తాబైనది. మార్చి 1వ తేదీ ఉదయం ఉప్పరపల్లె గ్రామంలోనే అప్పా సోదరుల ఇంటినుండి స్వామివారి ఆభరణాలు తీసుకువచ్చి పకీరప్ప,ఎల్లప్ప,ఆంజనేయ స్వామి ఉత్సవమూర్తులకు అలంకరణ చేపట్టి పూజలు చేస్తారు.సాయంత్రం అప్పా సోదరుల ఇంటి నుండి పకీరప్ప ఎల్లప్ప ఆంజనేయ స్వాముల విగ్రహాలను ఊరేగింపుగా బోరబండ లోనే పకీరప్ప స్వామి ఆలయమునకు తీసుకు వస్తారు. మార్చి 2వ తేదీ ఉదయం స్వామివారికి గంగాస్నానం చేపించి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. మధ్యాహ్నం 11 గంటల నుండి భోజన కార్యక్రమాన్ని మదనపురం గ్రామానికి చెందిన హైదరాబాదు శ్రీ రాములు ఏర్పాటు చేయడం జరుగుతుంది.సాయంత్రం ఐదు గంటలకు వేలాది మంది భక్తజన సందోహం మధ్య ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.ఈ ఉత్సవాలకు తెలంగాణ,కర్ణాటక రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడం జరుగుతుంది.ఈ సందర్భంగా మదనంతపురం గ్రామానికి చెందిన హైదరాబాద్ శ్రీరాములు మాట్లాడుతూ పకీరప్ప స్వామి వారిని దర్శించుకున్నచో మనకున్న సమస్యలను పరిష్కారమవుతాయని ఇక్కడ ప్రజలు నమ్మకం అన్నారు.అందువల్ల ఈ ఉత్సవాలకు వేల సంఖ్యలో భక్తులు హాజరవుతారన్నారు.

# అయ్యో.. సూపర్ స్టార్ సినిమాకు కాపీ మరక!




ఈమద్య కాలంలో ప్రతి ఒక్క సినిమా ను కూడా ఏదో ఒక సినిమా కు కాపీ అని లేదంటే ఇన్స్పిరేషన్ అంటూ ప్రచారం మొదలు అయ్యింది. ముఖ్యంగా స్టార్ హీరోల సినిమాల్లో ఎక్కువ శాతం సినిమాలు ఇలాంటి అపవాదును మూట కట్టుకోవాల్సి వస్తుంది. తాజాగా అజిత్ నటించిన వాలిమై సినిమాకు కూడా ఆ అపవాదు తప్పలేదు.జాకీ చాన్ నటించిన ఒక యాక్షన్ థ్రిల్లర్ కు ఈ సినిమా కాపీ అనే ప్రచారం మొదలైంది. ఆ సినిమా లో జాకీ చాన్ పోలీస్ ఆఫీసర్ గా కనిపిస్తాడు. ఆ సినిమాలో ఎలా అయితే విలన్స్ కోసం పోలీస్ గా హీరో పోరాటాలు చేస్తాడో అచ్చు వాలిమై లో కూడా అజిత్ పోలీసుగా పోరాటాలు చేశాడంటూ నెట్టింట ప్రచారం జరుగుతోంది. దర్శకుడు వినోద్ ను ప్రతిభా వంతుడు అని అనుకుంటూ ఉంటే ఇలా కాపీ సినిమాను తీసుకు వచ్చాడేంట్రా బాబు అంటూ కొందరు మీమ్స్ చేయడం మొదలు పెట్టారు.ఈ సమయంలో అజిత్ అభిమానులు వాలిమై పై జరుగుతున్న తప్పుడు ప్రచారంను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. కొందరు యాంటీ ఫ్యాన్స్ ఆ ప్రచారం ను మరింత పెంచేందుకు చూస్తున్న ఈ సమయంలో అజిత్ ఫ్యాన్స్ రంగంలోకి దిగి వాటిని కొట్టి పారేసే ప్రయత్నాలు చ్తేన్నారు. అజిత్ వాలిమై సినిమా లో పోలీస్ ఆఫీసర్ గా కనిపించాడు. పోలీస్ స్టోరీస్ ఎక్కువ శాతం కొన్ని సన్నివేశాలు సేమ్ గా అనిపిస్తాయి.పోలీసులు రౌడీ లను చేజింగ్ చేసే సన్నివేశాలు ప్రతి సినిమా లో ఉంటాయి. అంత మాత్రాన ప్రతి సినిమా ను కూడా కాపీ అంటారా అంటూ అజిత్ అభిమానులు ప్రశ్నిస్తున్నారు. జాకీ చాన్ సినిమా ది న్యూ పోలీస్ స్టోరీ మొత్తం చూస్తే అప్పుడు వాలిమై కి ఆ సినిమా కు ఎంత తేడా ఉంటుందో అర్థం అవుతుంది.కొందరు కేవలం ట్రైలర్ ను మాత్రమే చూపిస్తూ కాపీ మరక అంటించే ప్రయత్నాలు చేస్తున్నారని అజిత్ అభిమానులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ కాపీ వివాదంపై దర్శకుడు వినోద్ లేదా వాలిమై చిత్ర యూనిట్ సభ్యుల్లో ఎవరో ఒకరు స్పందిస్తే బాగుంటుందని అభిమానులు అంటున్నారు.

తమిళ స్టార్ హీరో అజిత్ నటించిన వాలిమై సినిమా భారీ అంచనాల నడుమ తాజాగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. తమిళంతో పాటు తెలుగు లో కూడా ఈ సినిమా ను భారీ ఎత్తున విడుదల చేయడం జరిగింది. తమిళనాట ఈ సినిమాకు పాజిటివ్ రెస్పాన్స్ వచ్చి మంచి ఓపెనింగ్ వసూళ్లను దక్కించుకుంది. లాంగ్ రన్ లో ఈ సినిమా బ్రేక్ ఈవెన్ సాధించడం ఖాయం అనే నమ్మకంతో అజిత్ అభిమానులు ఉన్నారు.సినిమా విడుదల అయ్యి బాగుంది అనే టాక్ ను దక్కించుకుని దూసుకు పోతున్న అజిత్ సినిమా వాలిమై కి కాపీ మరక అంటింది.

# టాలీవుడ్ లో సమంత 12 ఏళ్ల కెరీర్ జర్నీ




నేటి పోటీవాతావరణంలో నిలదొక్కుకుని అగ్ర నాయికగా హోదాను కాపాడుకోవడం అంటే ఆషామాషీ కాదు. పైగా నేటి ప్రేక్షకులు ఎప్పటికప్పుడు కొత్తందాల్ని కొత్తదనాన్ని కోరుకుంటున్నారు. పైగా ర్యాంప్ నుంచి నేరుగా రంగుల ప్రపంచంలో అడుగుపెట్టే భామలకు కొదవేమీ లేదు. ఇలాంటి కాంపిటీషన్ లో నేటితరంతో పోటీపడుతూ ఎప్పటికప్పుడు తమను తాము నిలబెట్టుకోవడం అంటే అదో పెద్ద సవాల్. కానీ అన్ని సవాళ్లను అధిగమించింది సమంత రూత్ ప్రభు.తనదైన ప్రతిభతో పరిశ్రమలో తనకంటూ ఒక స్థానాన్ని ఏర్పాటు చేసుకుంది. కెరీర్ పరంగా ఎన్నో ఒడిదుడుకులు ఉన్నా ఫ్లాపులు ఎదురైనా ప్రతి సందర్భాన్ని ఎంతో ఓర్పుగా నేర్పుగా ఎదుర్కొంది. తెలివైన ప్రణాళికలతో తనని తాను నిలబెట్టుకుంది.మొత్తానికి వ్యక్తిగత జీవితంలో కలత నుంచి కూడా బయటపడుతోంది. ఇటీవల వరుస సినిమాలతో సమంత బిజీ అయిపోయిన సంగతి తెలిసిందే. అటు జాతీయ స్థాయిలో వెబ్ సిరీస్ లు సినిమాలపైనా దృష్టి సారించింది.నేటితో సమంత కెరీర్ 12 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఏమాయ చేశావే చిత్రంతో సరిగ్గా 12ఏళ్ల క్రితం టాలీవుడ్ కి పరిచయమైన సమంతకు ఈ రోజు ఎంతో ప్రత్యేకమైనది. ప్రస్తుతం సెట్స్ పై ఉన్న 'యశోద' టీమ్ ప్రత్యేకించి సమంతకు శుభాకాంక్షలు చెబుతూ సెలబ్రేషన్ ని ప్లాన్ చేయడం విశేషం.ఈ చిత్రంలో సమంత కూడా గర్భిణీ పాత్రలో నటిస్తోందని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇంతకుముందు సామ్ నర్సు పాత్రను పోషిస్తున్నట్లు కథనాలు వచ్చినా కానీ ఇప్పుడు గర్భిణిగా ప్రయోగం చేస్తోందంటూ వార్తలు వినిపిస్తున్నాయి.రామానాయుడు స్టూడియోలో ప్రత్యేకంగా నిర్మించిన ఆసుపత్రి సెట్ లో సామ్ పై కొన్ని సన్నివేశాలను చిత్రీకరించగా .. గర్భిణి పాత్రలో సమంత నటిస్తోందంటూ గుసగుస వినిపించింది. చైతన్య నుంచి బ్రేకప్ అనంతరం సమంతకు గర్భిణి పాత్ర దక్కడం అన్నది యాధృచ్ఛికమే అయినా కానీ ఇది ఎంతో ఎమోషనల్ గా అభిమానులకు కనెక్టయ్యే వీలుందని విశ్లేషిస్తున్నారు.యశోద చిత్రంలో వరలక్ష్మి శరత్ కుమార్ కీలక పాత్రను పోషిస్తున్నారు. తన పాత్ర సమంత పాత్రతో సమానంగా ఉంటుందట. ఈ చిత్రం 2022 వేసవిలో తెలుగు- తమిళం- మలయాళం- కన్నడ- హిందీ భాషల్లో ఏకకాలంలో విడుదల కానుంది. ఆదిత్య 369- సమ్మోహనం వంటి సూపర్ హిట్ చిత్రాలను నిర్మించిన శివలెంక కృష్ణ ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

# టిడ్కో గృహాలు, జగనన్న కాలనీలు వెంటనే పేదలకు పంపిణీ చేయాలి

## పట్టణ పౌరుల సంక్షేమ సంఘం

నంద్యాల ఫిబ్రవరి 28 ( విభారె) :- టిడ్కో గృహాలు జగనన్న కాలనీలు వెంటనే పేదలకు పంపిణీ చేయాలని మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పౌరుల సంక్షేమ సంఘం కన్వీనర్ పుల్లా నరసింహ, నాయకులు శ్రీనివాసమూర్తి, మస్తాన్ వలీ, దర్శనం లక్ష్మణ్, వెంకట లింగం,శివ,పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల కోసం కట్టించిన టిడ్కో గృహాలు జగనన్న కాలనీలు వెంటనే పేద ప్రజలకు పంపిణీ చేయాలని.నంద్యాల పట్టణంలోని పేద ప్రజల కోసం కట్టించిన 10 వేలకు పైగా వున్న టిడ్కో గృహాలు ఏవరికీ ఉపయోగం లేక ఉన్నాయని,వాటిని పేద ప్రజలకు ఏప్పుడూ అందుబాటులోకీ వస్తాయో అని పేద ప్రజలు ఏదురుచూస్తున్నారని వారికీ వెంటనే కేటాయించాలని.లక్షల కోట్లు ఖర్చు పెట్టి కట్టించిన టీడ్కో గృహాలు లబ్దిదారులకు ఇంతవరకు మంజూరు చెయకపోవడం చాలా దారుణమన్నారు.వైసిపి ప్రభుత్వం ఇల్లు లేని పేద ప్రజలకు రూపాయికే ఇంటిస్థలం ఇచ్చి ఇల్లు కట్టించి రిజిష్టేషన్ చేయిస్తాను అన్న మాట ఇప్పుడు ఏమైంది అన్ని ప్రభుత్వాన్ని ప్రశ్నించినారు.రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో లక్షల కోట్లు ఖర్చు పెట్టి కట్టించిన



గృహాలు లబ్దిదారులకు ఇంతవరకు అందలేదని అన్నారు.పట్టణ ప్రాంతాలలో పేద ప్రజలు ఇల్లు లేక,ఇంటి స్థలం లేక వేలకు వేలు అద్దెలు కడుతూ బాడుగల ఇళ్లలో వున్నారని అన్నారు.వైసిపి ప్రభుత్వం అధికారంలోకీ వస్తే ఇల్లు లేని ప్రతి ఓక్కరకి ఇంటి స్థలం ఇస్తానని చెప్పిన మాట ఏమైందని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఇల్లు లేని వారికీ, లబ్దిదారులకు అందరకీ టిడ్కొ గృహాలు ఇవ్వాలని,లెనిపక్షంలో భవిష్యత్తులో లబ్దిదారులను కలుపుకోని ఉద్యమాలు చెస్తామని హెచ్చరించినారు. ఈ కార్యక్రమంలో జైలాన్, వినీత్, పేద ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీచైతన్య లో ఘనంగా సైన్స్ ఎక్స్పో వేడుకలు

ఎమ్మిగనూరు ఫిబ్రవరి 28 ( విభారె) స్థానిక బుధవారపేట లోని శ్రీచైతన్య పాఠశాల లో సైన్స్ ఎక్స్పో వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయని పాఠశాల ప్రిన్సిపాల్ మౌనిక తెలిపారు.జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం ఉదయం పాఠశాలలో ఏర్పాటుచేసిన సైన్స్ ఎక్స్పో కార్యక్రమానికి శ్రీచైతన్య విద్యాసంస్థల ఏ జి ఏం సురేష్ ,పాఠశాలల కోఆర్డినేటర్ శివకుమార్ ,శ్రీ చైతన్య పాఠశాల ప్రాంతీయ బాద్యులు వి .వెంకటేష్,ప్రభుత్వ జూనియర్ కళాశాల ఫిజిక్స్ లెక్చరర్ ఎల్లన్న ముఖ్య అతిథులుగా హాజరైనారు .ఈ సందర్బంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏ జి ఏం సురేష్ విద్యార్థులు నుద్దేశించి మాట్లాడుతూ ఈ సైన్స్ ఎక్స్పో వల్ల విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఎంతో దోహదపడుతుందని చెప్పారు.పాఠశాల ప్రాంతీయ బాద్యులు వి .వెంకటేష్ మాట్లాడుతూ ఈ సైన్స్ ఎక్స్పో వల్ల విద్యార్థులకు విజ్ఞాన శాస్త్ర రంగంలో సాంకేతిక ప్రగతికి ఎంతో ఉపకరిస్తుందని తెలిపారు .శ్రీచైతన్య పాఠశాల కోఆర్డినేటర్ శివకుమార్ ,పాఠశాల ప్రిన్సిపాల్ మౌనిక ,ప్రభుత్వ (టౌన్ )కళాశాల ఫిజిక్స్ లెక్చరర్ ఎల్లన్న ప్రసంగించారు .అనంతరం విద్యార్థులు రూపొందించిన అనేక ప్రయోగాలు ప్రదర్శించి వాటి గురించి చక్కగా వివరించారు ,ఈ ప్రయోగాలు అందరిని ఆకట్టుకున్నాయి.విద్యార్థులచే




రూపొందించిన ప్రయోగాలలో కొన్నిటికీ బహుమతులు బహుకరించారు .ఈ కార్యక్రమం లో డీన్ వీరయ్య ఆచారి , ఉపాధ్యాయులు కే .రంగస్వామి ,ఇంద్రసేనా రెడ్డి ,ఖాదిర్ ,పర్వీన్ ,సురేఖ ,మల్లెస్వరి ,విద్యార్థులు ,తల్లిదండ్రులు పాల్గొన్నారు .

# లెదర్ కోట్ తో గుబులు రేపిన మాజీ మిస్సు..!

అందానికి అందం వేడి ఉన్న కథానాయిక ఇషా గుప్తా. బోల్డ్ యాటిట్యూడ్ తో కుర్రకారు గుండెల్లో గుబులు రేపడం తనకు హాబీ. ఈసారి కూడా అలాంటి ఫోటోషూట్ తో యూత్ లో మంటలు పెట్టింది. బ్లాక్ పర్పుల్ లెదర్ జాకెట్ లో కనిపించి ఇషా మైండ్ బ్లాక్ చేసింది. బ్లాక్ లో ఇన్నర్ అందాల ఎలివేషన్



తో రెచ్చిపోయింది.ఇషాజీ తాజా ఫోటోషూట్ అంతర్జాలంలో వైరల్ గా మారింది. ఎంపిక చేసిన డిజైన్ ఏదైనా టీజ్ చేయడం ఎలానో అందాల ఈషా గుప్తాను అడగాలి. ఈ సీనియర్ టాప్ మోడల్ కం నటి కంటికి కునుకుపట్టనివ్వని ట్రీట్ తో చెలరేగడం నిత్యకృత్యమే. ఇంతకుముందు రామ్ చరణ్ వినయ విధేయ రామ లో అదిరిపోయే ఐటమ్ నంబర్ తో గుబులు రేపిన ఇషాజీ మాజీ మిస్ ఇండియా గాను సుపరిచితం.ఈషా గుప్తా సోషల్ మీడియాల్లో ఎంత యాక్టివ్ గా ఉంటుందో తెలిసిందే. ఇన్ స్టా వేదికగా ఈషాజీ షేర్ చేసే హాట్ ఫోటోషూట్లు సంచలనంగా మారుతుంటాయి. ఇక బికినీలు స్విమ్ సూట్లలో ఇప్పటికే అగ్గి రాజేస్తూ.. నిరంతరం తననుంచి స్టీమి ఎఫైర్స్ ని బయటపెడుతుంటుంది. ఇటీవల ఈషా వరుస హాట్ ఫోటోషూట్లు మతులు చెడగొడుతున్నాయి. అవన్నీ వైరల్ గా మారుతున్నాయి.ఇక ఈషా స్పానిష్ బోయ్ ఫ్రెండ్ తో షికార్లు చేయడంపైనా అప్పట్లో గుసగుసలు వినిపించాయి. తన తొలి వెబ్ షో 'రిజెక్ట్ ఎక్స్' తరువాత ఇషా ఇటీవల ఓ సింగిల్ ఆల్బమ్ తో అభిమానుల ముందుకు వచ్చింది. ఇటీవల తాను బాధాకరమైన ఎసిఎల్ గాయం నుంచి కోలుకున్నానని తనకు ఆసక్తిని కలిగించి ఆకర్షించే బలమైన పాత్రల కోసం చూస్తున్నానని వెల్లడించింది.మోకాలి గాయం నుండి కోలుకోవడానికి ఈషా ఆమె సంపాదించిన డబ్బు అంతా ఖర్చు చేసిందట. రిజెక్ట్ ఎక్స్ షో కాకుండా గుప్తాజీ చివరిసారిగా 'వన్ డే: జస్టిస్ డెలివర్డ్' అనే ఇు చిత్రంలో కనిపించింది. ఆమె క్రైమ్ బ్రాంచ్ ఆఫీసర్ లక్ష్మి రతి పాత్రను పోషించింది. అశోక్ నందా దర్శకత్వం వహించిన ఈ థ్రిల్లర్ చిత్రంలో అనుపమ్ ఖేర్- కుముద్ మిశ్రా- అనుస్మృతి సర్కార్ కూడా నటించారు. ఇషా గుప్తా తదుపరి రెండు బాలీవుడ్ చిత్రాలలో నటిస్తున్నారు. దేశీ మ్యాజిక్ - హేరా ఫేరి 3 లలో కనిపించనుంది.

# కోహ్లి రికార్డును బద్దలు కొట్టిన శ్రేయస్

శ్రీలంకతో జరిగిన మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో హ్యాట్రిక్ హాఫ్ సెంచరీలతో అదరగొట్టి ప్లేయర్ ఆఫ్ ద సిరీస్‌గా నిలిచిన టీమిండియా స్టార్ టాపార్డర్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ అరుదైన రికార్డును నెలకొల్పాడు. పరుగుల యంత్రం, టీమిండియా మాజీ సారథి విరాట్ కోహ్లి పేరిట ఉన్న సిరీస్‌లో అత్యధిక పరుగుల రికార్డును శ్రేయస్ బ్రేక్ చేశాడు. మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో (2016లో ఆస్ట్రేలియాపై) కోహ్లి అత్యధికంగా 199 పరుగులు చేయగా, తాజాగా శ్రీలంకతో జరిగిన సిరీస్‌లో శ్రేయస్.. మూడు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 204 పరుగులు సాధించి కోహ్లి రికార్డును బద్దలు కొట్టాడు. ఈ సిరీస్ మొత్తం అజేయంగా నిలిచిన శ్రేయస్.. తొలి మ్యాచ్‌లో 28 బంతుల్లో 57 పరుగులు, రెండో మ్యాచ్‌లో 44 బంతుల్లో 74 పరుగులు, మూడో మ్యాచ్‌లో 45 బంతుల్లో 73 పరుగులు చేశాడు. ఈ క్రమంలో హ్యాట్రిక్ హాఫ్ సెంచరీలు సాధించిన శ్రేయస్.. కోహ్లి (2012, 2014, 2016), రోహిత్ శర్మ (2018), కేఎల్ రాహుల్ (2018, 2021)ల తర్వాత ఈ అరుదైన ఫీట్‌ను సాధించిన మూడో భారత బ్యాటర్‌గా రికార్డుల్లోకెక్కాడు. ఇదిలా ఉంటే, ధర్మశాల వేదికగా జరిగిన మూడో టీ20లో కెప్టెన్ దసున్ శనక (37 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్సర్లతో 74 నాటౌట్) ఒంటిరి పోరాటం చేయడంతో లంక జట్టు గౌరవప్రదమైన స్కోర్ చేయగలిగింది. శనకకు చండీమాల్(27 బంతుల్లో 2 ఫోర్లతో 25) సహకరించడంతో లంకేయులు నిర్ణీత ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 146 పరుగులు చేశారు. టీమిండియా బౌలర్లలో ఆవేశ్ ఖాన్ 2, సిరాజ్, హర్షల్ పటేల్, రవి బిష్ణోయ్ తలో వికెట్ పడగొట్టారు.అనంతరం లంక నిర్ధేశించిన 147 పరుగుల టార్గెట్‌ను ఛేదించేందుకు బరిలోకి దిగిన టీమిండియా మరో 19 బంతులు మిగిలుండగానే లక్ష్యాన్ని చేరుకుని 3 మ్యాచ్‌ల సిరీస్‌ను 3-0 తేడాతో క్లీన్ స్వీప్ చేసింది. ఈ విజయంతో టీమిండియా వరుసగా 12వ మ్యాచ్‌లో విజయం సాధించి అఫ్ఘనిస్థాన్ పేరిట ఉన్న అత్యధిక వరుస విజయాల రికార్డును సమం చేసింది. శ్రేయస్ అయ్యర్ (45 బంతుల్లో 73; 9 ఫోర్లు, సిక్సర్) సిరీస్‌లో వరుసగా మూడో హాఫ్ సెంచరీ బాది టీమిండియాను విజయతీరాలకు చేర్చాడు. మరో ఎండ్‌లో రవీంద్ర జడేజా (15 బంతుల్లో 22 నాటౌట్) శ్రేయస్‌కు సహకరించాడు.


## FORM IV

Statement about ownership and other Particulars about newspaper **VIBHARE TELUGU DAILY** to be Published in the first issueevery year after the last day of February 2022.

1. Place of Publication : Kurnool
2. Periodicty of its Pulication : Daily (M)
4. RNI No. : **APTEL/2019/77190**
5. Printers Name : **A. VIJAYA BHASKARA REDDY**
   Nationality : Indian
   Address : SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL-518 001 A.P.
6. Publisher Name : **A. VIJAYA BHASKARA REDDY**
   Nationality : Indian
7. Editor's Name : **A. VIJAYA BHASKARA REDDY**
   Nationality : Indian
   Address : AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. A.P
8. Names and Address and Individuals who own the news papers or Share holders holding more than one Percent of the total capital. : **A. VIJAYA BHASKARA REDDY**

I **A. VIJAYA BHASKARA REDDY** hereby declare that the Particulars given above are true to the best of my Knowledge and belief .

Date : 28.02.2022 Sd/- Signature of Publishers


EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.**
**PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**